Reg No. 45 Estd: 1925
GOLKONDA PATRIKA HYDERABAD
సంపుటి: 8 సంచిక: 285
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శనివారం
26-11-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన్ వారి తామరమందునే వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

ఎస్. ఆర్. సి. నివేదికపై రాష్ట్ర శాసనసభ చర్చ ప్రారంభం

అసెంబ్లీ అభిప్రాయాన్ని కేంద్రం లేక పార్లమెంటులెక్క కట్టాల్సిన అగత్యంలేదని ముఖ్యమంత్రి

హైద్రాబాద్, నవంబరు 25

నేడు ఉద్రిక్త వాతావరణంలో ప్రారంభమైన రాష్ట్ర శాసన సభ ప్రత్యేక సమావేశంలో ఎస్. ఆర్. సి. నివేదికను పరిశీలింపవలసినదిగా ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు కోరారు.

వీరు రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కేవలం సిఫారసు వంటిదేనని, దీనికి కేంద్ర ప్రభుత్వం లేక పార్లమెంటు కట్టుబడి ఉండవలసిన అవసరంలేదని, తుదినిర్ణయాలు ఎస్.ఆర్.సి. నివేదికపై పార్లమెంటే తీసుకొనగలదని స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా వ్యవహరించాలని కోరారు.

ఎస్. ఆర్. సి. నివేదిక దృష్ట్యా హైద్రాబాద్ రాష్ట్ర భవిష్యత్ వ్యవస్థనుగూర్చి చర్చించుటకు రాష్ట్ర శాసనసభ అయిదు రోజుల ప్రత్యేక సమావేశం నేడు కడుఉద్రిక్త వాతావరణంలో ప్రారంభమైనది. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ నిండిపోయినవి. కాంగ్రెస్ ప్రతిపక్షాల సభ్యులంతా హాజరయినారు. ఈనాటి సమావేశానికి స్పీకర్ కాశీనాథరావు వైద్య అధ్యక్షత వహించారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసుల పరిశీలింప వలసినదిగా ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు సభను కోరుతూ దాదాపు గంటన్నరసేపు మాట్లాడినారు. కమిషన్ సిఫారసుల వివరిస్తూ వానిపై తమ వ్యక్తిగత అభిప్రాయాల తెలిపారు.

ప్రజలు ప్రశాంతంగా ఓరిమితో ఉద్రేకరహితంగా కమిషన్ సిఫారసులపై తమఅభిప్రాయాలను వ్యక్తం చేయాలని ప్రభుత్వం శాంతి భద్రతలకు భంగం కలుగడాన్ని సహింపజోదని ఆక్రమచర్యలు అరాజక పద్ధతులుకూడవని 'విజ్ఞప్తి చేశారు ముఖ్యమంత్రి.

రామకృష్ణారావుగారు ఇలా తెలిపారు:-

"1953 డిసెంబర్ 22 వ తేదీన ప్రధాని నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటనను అనుసరించి భారత ప్రభుత్వ హోం మంత్రాలయం రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను పరిశీలించుటకు ఫజలీ, హెచ్. ఎన్. కుంజ్రూ, కె.ఎమ్ పణిక్కర్ లతోకూడిన కమిషన్‌ను ఏర్పరచినది. ఈ కమిషన్ దేశాన్ని యావత్తు పర్యటించి అందచేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కమిషన్ చేసిన సిఫారసుల ఈ సభా సభ్యుల అభిప్రాయాల గూడా గమనించడం అవసరమని నేను తలుస్తున్నాను.

రాష్ట్రాల పునర్నిర్మాణం అనగా భారతరిపబ్లిక్ భవిష్యత్ పటానికి రూపురేఖలు దిద్దవలసినది, తుదినిర్ణయాలు తీసుకొనవలసినది పార్లమెంటేనని నేను స్పష్టంచేస్తున్నాను. కమిషన్ సిఫారసులపై భారతప్రభుత్వం ఆయాప్రాంతాల ప్రజాభిప్రాయాన్ని గూడా గమనింపవలచినది. రాష్ట్రఅసెంబ్లీ తన అభిప్రాయాల తెలుపవచ్చును. కాని అసెంబ్లీ నిర్ణయం కేవలం సిఫారసు వంటిదేకాని దీనికి పార్లమెంటు లేక భారత ప్రభుత్వం కట్టుబడి వ్యవహరింప వలసిన అవసరం లేదు.

రాష్ట్రాల పునర్నిర్మాణంపై పార్లమెంటు నిర్ణయమే మనము గ్రహింపవలసినది. దానినిఅనుసరించుటలో ప్రభుత్వమునకు తోడ్పడవలెను.

వ్యక్తిగత అభిప్రాయం

ముఖ్యమంత్రి లిఖితపూర్వకమైన పై ప్రకటనను చదివిన తర్వాత సభానాయకునిగా కాక వ్యక్తిగత హోదాలో ఈ అభిప్రాయముల తెలుపుచున్నానని విశాలాంధ్రను నమ్ముతూ ఇలా మాట్లాడినారు.

హైద్రాబాద్ రాష్ట్రంలోనిముఖ రాష్ట్ర కన్నడ ప్రాంతాలు వీలయినంత బడినతర్వాత అవశిష్ట హైద్రాబాద్ రాష్ట్రమును 1951 లో శాసన సభలోని మూడింట రెండు వంతుల సభ్యుల అంగీకారాన్ని అనుసరించి ఆంధ్రలో లీనం కావలెనని కమిషన్ సిఫారసు చేసినను అది తెలంగాణా రాష్ట్రమును శాశ్వతంగా ఉంచవలెనని అనుకోలేదు. ఆర్థిక సౌష్టవం ఉన్నంత మాత్రాన ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని ఏమున్నది? ముద్యనిషేధం ప్రవేశపెట్టిన తర్వాత పెద్దలోటు ఏర్పడగలదు. తెలంగాణము వేరుగాఉండిన అభివృద్ధికై కేంద్రమునై ఎక్కువగా ఆధారపడవలసిరాగలదు. ఆంధ్రలో కలసిన త్వరితంగా అభివృద్ధి చెందగలదు. ఉద్యోగాల విషయంలో ఇక్కడివారు భయపడవలసిన అవసరం లేదు. కేంద్రం రెండవ పరాణాళికలో కావలసినన్ని ఉద్యోగాల సృష్టిస్తున్నది. హాయిద్రాబాద్ ఆంధ్రలో కలసినను ఇక్కడి విద్యాసంస్థలలో బయటివారు నిండిపోయెదరని భయపడవలసిన అవసరం విద్యార్థులకు ఉండ అవసరం లేదు.

కాంగ్రెస్ కార్యవర్గం తెలంగాణా భవిష్యత్తుపై ఒకసలహా ఇచ్చినది. అది సలహామాత్రమే. ప్రజాభీష్టానికి అనుగుణంగానే తెలంగాణా ప్రజలు వాంఛించిననే విశాలాంధ్ర ఏర్పడవలెనని చెప్పినది. ఈ సలహాను ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్ వాదులు పాటించాలి.

రేపు తీర్మానాల చర్చ

వీరితర్వాత వి. బి. రాజుముఖ్యమంత్రి ప్రతిపాదనను సభవారు పరిశీలించాలని కోరారు.

విశాలాంధ్రను కోరుతూ పుల్లారెడ్డి (కాంగ్రెస్) వి. డి. దేశ్‌పాండే ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించే తీర్మానాలు రేపుచర్చకు తీసుకొనబడుతవి.

స్పీకర్ కె. ఎస్. వైద్య ఇద్దరు ఎం. ఎల్. ఏ-లు కె. రాజమల్లు,

(4 వ పేజీ చూడుడు)

వరికోతకోసిన కృశ్చేవ్

పూనా, నవంబర్ 25

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శినికితా కృశ్చేవ్ నేడు యిక్కడకు 20 మైళ్ళదూరంలోగల వడగాం బియ్యపు ఉత్పత్తికేంద్రములో రైతులతో కలసి 1 వరి చేనుకోతలో పాల్గొన్నారు.

రైతుకుటుంబంలో జన్మించిన కృశ్చేవ్ సోవియట్ యూనియన్‌లో వ్యవసాయోత్పత్తితో చాలా సన్నిహితసంబంధాన్ని కలిగివున్నారు. కృశ్చేవ్ ఈకేంద్రానికి వచ్చినప్పుడు కొందరు పనిచేస్తుండటంచూసి ఉండబట్టలేకరం లోనికిఉరికిస్వయంగా వ్యవసాయపనిలో పాల్గొన్నారు.

తాను ధరించియున్న యాక్రోలిన్ యక్ దుస్తులు విడచి "కొడవలి యివ్వండి" అని ఆయన ఒక రైతును అడిగి నిపుణుడైన రైతువలెనే పంటను కోయడం ప్రారంభించారు.

తానుకోసిన వరిలోనూ కొడవలిలోనూ కొడవలియిచ్చిన రైతువద్దకు వచ్చి బాణీని యిస్తూ కృశ్చేవ్ కృతజ్ఞతలు తెలిపారు.

"విప్లవానంతరం ముందు కూడా మేము ఉచితంగానే పొలంలో పని చేసేవారం. ఇప్పుడు పరిస్థితులు బాగుపడినవి" అని చెప్పి నిశ్శబ్దంగా ఆయన అక్కడినుండి వెళ్ళిపోయారు.

పండిత్ నెహ్రూ

డిసెంబర్ 8న హైద్రాబాద్‌కు రాక

కర్నూలు, నవం 26

హాయిద్రాబాద్ మీదుగా డిసెంబర్ 9వతేదీన కర్నూలుకు ప్రధాని నెహ్రూ వస్తున్నారు.

కర్నూలునుండి మాచర్లకు వెళ్ళి 10వతేదీన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. కర్నూలునుండి గుంటూరు వరకు వెళ్ళి అక్కడినుండి విజయవాడకు వచ్చి గన్నవరం విమానాశ్రయంలో ఢిల్లీకి విమానాన్ని ఎక్కగలరు.

(ఎ. ఎన్. ఎస్.)

ఒక బాలిక మృతదేహం అనకాపల్లిలో దొరికినది. పోలీసులు ఈస్థలానికి వెళ్ళి దర్యాప్తుచేస్తున్నారు.

తిరిగి బొంబాయి అసెంబ్లీ సమావేశం

బొంబాయి, నవం 25

జనవరి 28న బొంబాయి శాసనసభ ప్రత్యేకంగా తిరిగి సమావేశ పరచబడి రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ నివేదికను చర్చింపవలసినదిగా కోరబడగలదు ఈ సమావేశము నాలుగురోజులు జరుగుతుంది. కమిషన్ నివేదికపై భారతప్రభుత్వబిల్లు దీనిలోనే ప్రతిపాదింప బడుతుంది.

(యు. పి. ఐ)

ఆంధ్రశాసన సభ

ఎస్. ఆర్. సి. నివేదికపై చర్చ

కర్నూలు, నవం 25

ఆంధ్ర శాసనసభ ఎస్.ఆర్. సి. రిపోర్టుపై చర్చను ప్రారంభించినది. ఇది రేపుకూడా దీనిపై చర్చనుజరుపగలదు.

ముఖ్యమంత్రి గోపాల్‌రెడ్డిగారు ప్రతిపాదించిన అధికార తీర్మానంలో తెలంగాణ ఆంధ్రుల ఏకీకరణ 1961 వరకు ఆపబడగూడదని ఇప్పుడే జరుగుతున్నదానిని తిరిగిబుర్రిని చేర్చబడవలెనని సిఫారసు చేసినందుకు హర్షాతిరేకత ప్రకటింపబడినది.

విశాలాంధ్రకు కర్నూలువ్యతిరేకత

హైద్రాబాద్‌లో శ్రీ గుప్తా వివరణ

హైద్రాబాద్, నవం 25

నిన్న ప్రతాపగిర్జి కోటీలో విద్యార్థికన్వెన్షన్ వేదికపై, కర్నూలు పట్టణకాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ గుప్తాగారుయిట్లుప్రసంగించారు. "నేను 8 సంవత్సరములనుండి కర్నూల్ టౌన్‌కాంగ్రెస్ కార్యదర్శిగ పనిచేస్తూన్నాను, కర్నూలులో పెద్దసభ యిటీవలజరిగి విశాలాంధ్రను వ్యతిరేకించి. రాయలసీమలో శ్రీ బాగుపాష్టు ఉత్తర నర్కారువారు మనస్ఫూర్తిగా అమలుపరువలేదు. మాకు రాజధానినిర్ణయింపబడినప్పటినుండి, తెల్లవారు లేస్తే యెప్పుడు రాజధానిపీకివేద్దామాఅని చూస్తున్నారు. ఉద్యోగాలలో కోస్త రాయలసీమ జిల్లాలకు కేటాయించి నప్పటికిని, ఏదోవంక పెట్టి వారితరపువారిని నియమించుచున్నారు. వారిచ్చిన వాగ్దానాలు కేవలము చిత్తుకాగితములు అయిపోయినవి. మేమేబాధపడుతుంటే మీరు విశాలాంధ్రప్రజలవ కురింతభాగ్యమంటారు. మీరు శ్రద్ధగా ఆలోచించుకోండి. ఎప్పుడైనా కునస్సులు కలిస్తే విశాలాంధ్ర నిర్మాణం చేద్దాం.

వెంకటరావు జాధవ్

అసెంబ్లీకి ఫుల్‌మరి నియోజకవర్గంనుండి ఎన్నికయినసభ్యుని హాజరు

హైద్రాబాద్, నవం 25

ఔరంగాబాద్ జిల్లాలోని ఫుల్‌మరి నియోజకవర్గంనుండి ఎన్నికయిన వెంకటరావుజాధవ్ నేడు తొలిమారుగా అసెంబ్లీ సమావేశానికి హాజరయి ప్రమాణస్వీకారాన్ని చేశారు- వీరిని ముఖ్యమంత్రి రామకృష్ణారావు ప్రతిపక్ష నాయకుడు వి-డి- దేశపాండే యు- పి- పి- నాయకుడు శ్రీపత్‌రావు కడం వీరిని ఆహ్వానించారు.

(ఎ.ఎన్.ఎస్.)

రష్యన్ నాయకుల శ్రీనగర్ యాత్ర

డిశంబరు 9 న

శ్రీనగర్, నవంబరు 25

సోవియట్ నాయకులు మార్షల్ బులానిన్, నికితాకృశ్చేవ్‌లు డిశంబరు 9 వ తేదీన శ్రీనగర్ కూడా వెళ్ళడానికి కార్యక్రమం సిద్ధంచేసుకున్నారు.

శ్రీనగర్‌లో వివిధ కార్యక్రమాలతో పాటు వీరికి పౌరసన్మానం ఏర్పాటుచేయబడుతున్నది.

లండన్ మీద ఆకాశ చక్రాలు

లండన్, నవం 25

గతరాత్రి థేమ్స్‌నది ఒడ్డున విహరిస్తున్నవారు, ఇతర బాటసారులు రంగుల కాంతిమయ గోళాలు ఆకాశములో అతివేగంగా ప్రయాణము చేస్తూ లండన్ నగరంమీద ఎగురడాన్ని గమనించడంతో మళ్ళీ ఆకాశచక్రాల ప్రస్తావన లండన్‌లో నేడు ముమ్మరించింది.

పోలీసు అధికారులుకూడా యీ ఆకాశ చక్రాలను గత రాత్రి చూశారు. అనేకులు బ్రిటిష్ వైమానికశాఖవారికి యీ విషయమై ఫోన్లు చేశారుగాని వారు ఏమిచెప్పకుండా మౌనం వహించారు.

తెలంగాణావాడవాడలా ప్రజా ఉద్యమవిజయభేరి

విశాలాంధ్ర వాదుల గుండెల్లో గుబులు, ఉండుండి దిగులు

(మా ప్రత్యేక రాజకీయ విలేఖరి) హైద్రాబాద్, నవంబరు 25

హైద్రాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలలో 144 సెక్షన్ ఉన్నను నేడు జరిగిన బ్రహ్మాండమైన హర్తాళం ప్రజ తెలంగాణా రాష్ట్రాన్ని ఎంత ప్రగాఢంగా వాంఛిస్తున్నదో తెలుపుటకు ప్రత్యక్ష నిదర్శనంగా తీసుకొనవచ్చును. జిల్లాల నుండి గూడా అన్ని స్థలాలలో కూకటి గ్రామాల. దెగ్గరినుండి తెలంగాణా వాంఛ మారోగ్గి విశాలాంధ్రవాదుల గగ్గోలు పరుస్తున్నది.

ఉభయనగరాలలో ఎట్టిఅవాంఛనీయ సంఘటనలు లేకుండా హర్తాళం ప్రశాంతంగా జరిగినదని పోలీస్ వర్గాలు గూడా ధృవపరుస్తున్నవి. వ్యాపార సంస్థలు కొనకు కిల్లీకొట్ల నుండి మొదల్కొని విద్యాసంస్థలు అనగా నానక్‌రామ్ భగవాన్‌దాస్ మెడికల్ కాలేజి, సిటీ కాలేజి, కాదర్ మూట్ కాలేజి, ప్రభుత్వ సాంకేతిక కళాశాల, సైఫాబాద్ కళాశాల, ఆర్ట్సు కళాశాల, వెటరినరీ కళాశాల విద్యార్థులు ఈ హర్తాళంలో పాల్గొన్నారు. హోటళ్లు దెగ్గరినుండి బంద్ అయినవి. పి.సి.సి అధ్యక్షులు జె. వి. నరసింగరావు హైద్రాబాద్ మేయర్ పాషాబోద్దీన్ అహమద్‌ఖాన్, బొజ్జం నరసింహులు తదితర నాయకులు నగరపు వివిధ ప్రదేశాలకువెళ్లి ప్రజలు ఉద్రేకం చెందరాదని ప్రశాంతంగా వ్యవహరించాలని ఉద్బోధించారు.

నేడు నగరంలో వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచినందుకు నగర కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు వాసుదేవ నాయక్ ప్రజలప్రశంసించారు. కృష్ణస్వామి ముదిరాజ్ ఎస్. కెంకటస్వామి గంగారామ్ కె. రంగారావు గారులు ఒక సమష్టిప్రకటనలో తెలంగాణా రాష్ట్రం కావాలని ప్రశాంతంగా ఉభయనగరాలలో హర్తాళాన్ని జరిపినందుకు ప్రజానీకాన్ని అభినందించారు. నేడుతెలంగాణాను బలపరచేవారు నూటికి 90 మంది కాదు 99.9 శాతమని స్పష్టమైపోయినది. ఈ హర్తాళం తెలంగాణా రాష్ట్రాన్ని వ్యతిరేకించేవారికి కనువిప్పు కావాలి, వారు ప్రజాభిప్రాయాన్ని గమనించి మెలగిప్రజల వాస్తవ ప్రతినిధులుగా తయారవాలి అని సలహా ఇస్తున్నారు వీరు.

ఖమ్మంలో హర్తాళం

నేడు ఖమ్మంలో సంపూర్ణ హర్తాళం జరిగినది. తెలంగాణా దినోత్సవాన్ని అందరుప్రజలు ఉత్సాహంతో జరిపారు. అన్ని హోటళ్ళు దుకాణాలు స్వచ్ఛందముగా మూసబడినవి. పెద్ద ఊరేగింపు తీయబడినది. సభావేశం జరుపబడి తెలంగాణాను కోరుతూ తీర్మానం చేయబడినది.

వరంగల్‌లో

రాష్ట్రాల పునర్నిర్మాణకమీషన్ నివేదికపై హాయిద్రాబాద్ శాసన సభ చర్చ ప్రారంభించిన సందర్భంలో నేడు ప్రత్యేక తెలంగాణ సమితి పిలుపునందుకొని వరంగల్‌నగరంలో బ్రహ్మాండమైన హర్తాళ్ జరిగింది.

చిల్లర కొట్లతోసహా అన్ని పూలు మార్కెట్లు మూసివేయబడినవి. వాణిజ్య, వ్యాపారాలు స్థభించిపోయినవి. ఈ హర్తాళ్‌ను విచ్ఛిన్నం చేయడానికి విశాలాంధ్రవాదులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి.

నగరంలో 144 వ సెక్షన్ అమలులో నున్నందున ఊరేగింపులు, సభలు మాత్రం జరగలేదు.

ప్రత్యేక తెలంగాణసమితి కార్యదర్శి కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి, హాయిద్రాబాద్ ముఖ్యమంత్రికి, పి. సి. సి. అధ్యక్షునికి ఒక మెమోరాండంను పంపిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించవలసిందిగావిజ్ఞప్తి చేశారు.

ఇతర ప్రదేశాలనుండి

మాకు అందుతున్న వార్తలుఅన్ని జిల్లా తాలూకా ప్రధాన స్థలాలలో నేడు హర్తాళం జరుపబడి సమావేశాలు ఊరేగింపులు తీయబడినవని తెలుపుతున్నవి. ఈఅన్ని స్థలాలలోను ఆయానియోజకవర్గాలఎం.ఎల్.ఏలు ఎస్. ఆర్. సి. సిఫారసులబలపరుస్తూ ఓటు చేయవలసినదిగా కోరబడినది.

(వ పేజీ చూడుడు)

ఇకనైనా ప్రజాభిప్రాయాన్ని గమనించండి!

స్పీకర్‌కు సికింద్రాబాద్, కంటోన్మెంట్ తెలంగాణా పౌరకమిటీ మెమోరాండం

సికింద్రాబాద్, నవం 25

సికింద్రాబాద్ నగరం మరియు కంటోన్మెంటు ప్రాంతపు తెలంగాణా పౌరకమిటి హైద్రాబాద్ శాసనసభ స్పీకర్‌కుఅందచేసిన ఒకమెమోరాండంలో నేడు జరిపిన హర్తాళం ఆంధ్ర, తెలంగాణాల ఏకీకరణకు బలవత్తరమైన వ్యతిరేకతను ప్రస్ఫుటం చేస్తున్నదని సూచించారు.

ప్రజాభిప్రాయాన్ని బాగా గ్రహించే ఎస్. ఆర్. సి. అవశిష్ట హైద్రాబాద్‌కు సిఫారసు చేసినదని ఇట్టి ఉన్నతాధికార సంఘ సిఫారసు త్రోసివేయడం అప్రజాస్వామికం కాగలదని ప్రస్తుతశాసనసభ ఈవిషయంపై ఎట్టి నిర్ణయాన్ని తీసుకొనరాదని ప్రజలు కోరుతున్నారని ఇందు తెలుపబడినది. ఇంకాదీనిలో తెలంగాణా భవితవ్యంపైమహారాష్ట్ర కర్నాటక ఎం. ఎల్. ఏ లకు నిర్ణయాన్ని తీసుకొనే హక్కులేదని స్పీకర్ ప్రజా వాంఛను గమనించాలని కోరబడినది.

ఈకమిటి ప్రజలు వ్యాపారస్తులు నేడు విజయవంతంగా హర్తాళాన్ని జరుపుటను సమర్థించినది. ప్రశాంతతను కాపాడాలని కోరినది. సికింద్రాబాద్ మునిసిపాలిటీ కంటోన్మెంటుబోర్డు ప్రజావాంఛకు వ్యతిరేకంగా ఆంధ్రతో తెలంగాణా లీనీకరణ జరుగరాదని తీర్మానించినందుకు ఆత్మీయ నూతకంగా వీని సభ్యులు రాజీనామా ఇవ్వాలని కోరినది.

సికింద్రాబాద్ కిరాణా జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.ఎస్. నరసింగరావు కిరాణా దుకాణదారు లంతా హర్తాళాన్ని జరుపుటకు ప్రయత్నించారు. ప్రత్యేక తెలంగాణమునే ఈ వ్యాపారస్తులంతా కోరుతున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోకర్‌మల్ ఒక ప్రకటనలో బంటనగరాల వ్యాపారస్తులు ప్రజాభీష్టకు అనుగుణంగా హర్తాళాన్ని విజయవంతం చేయడాన్ని అభినందించారు. వీరు విశాలాంధ్ర వాదులు వీధుల తిరిగి హర్తాళాన్ని విఫలం చేయ ప్రయత్నించారని పోలీసుల సహాయంతో దుకాణాల తెరిపింపచూచారని అయినా విఫలులయినారని తెలుపుతున్నారు.

హైద్రాబాద్ దందాపారి సభ కార్యకర్తలు నేటి హర్తాళాన్ని వ్యాపారస్తులు జరిపినందుకు అభినందిస్తూ పోలీసులతో విశాలాంధ్ర వాదులు కొందరిని అరెస్టు చేయించినారని అయినా వారి పన్నాగాలు నెగ్గలేదని సూచిస్తున్నాను.

కృశ్చేవ్ చే డాక్టర్ సలహా

ధిక్కరణ

పూనా, నవం 25

తన డాక్టరు దగ్గర లేని అవకాశాన్ని తీసుకొని సోవియట్ నాయకుడు కృశ్చేవ్ నేడు అతని సలహాకు విరుద్ధమైన పనిచేశారు.

బియ్యపు ఉత్పత్తి క్షేత్రంవద్దఒక కప్పు చల్లని కాఫీకి ఉత్కర్షు చేసిన కృశ్చేవ్ యిలా అన్నారు: "నా డాక్టర్ కాఫీని గాని చాకోలేట్‌ను గాని ఎన్నడూ తీసుకొనవద్దన్నారు. ప్రస్తుతం ఆయనక్కడ లేరు. గనుక మీతో పాటు కాఫీనిత్రాగనివ్వండి".

రాష్ట్ర విభజన దృష్ట్యా ఎన్.జి.ఒ.ల భవిష్యత్తు

అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానాలు

హైద్రాబాద్, నవం 25

ఎస్.ఆర్.సి. సిఫారసుల ననుసరించి హైద్రాబాద్ రాష్ట్రం విభజింపబడిన నాన్ గజిటెడ్ ఉద్యోగులకు వారు కోరిన ప్రాంతాలలో ఉండిపోయే అవకాశాన్ని ఇవ్వడమా వదా అనువిషయంలో ఇంకా ప్రభుత్వం ఒకనిర్ణయానికి రాలేదని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు తెలిపారు.

రాష్ట్ర శాసనసభ నేడు సభ్యులు ప్రశ్నింపగా ఇంకా రాష్ట్రవిభజననుగూర్చి కేంద్రం ఒకనిర్ణయాన్ని తీసుకొనలేదని, పార్లమెంటు ఈ సందర్భంలో శాసనాన్ని ఆమోదించినప్పుడే రాష్ట్రప్రభుత్వం ఎన్.జి.ఓ. లకు అస్సన్‌ను ఇచ్చేవిషయమై ఆలోచిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాల పూర్తిగా రక్షింపగలదని హామీ ఇచ్చారు.

ఆర్-సి- దేశముఖ్ చేసిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు హైద్రాబాదు రాష్ట్రంలో తెలుగు కన్నడ మహారాష్ట్ర గజిటెడ్ నాన్‌గజిటెడ్ ఉద్యోగు లెందరు ఉన్నారో సమాచారం సేకరింపబడుతున్నదని వివరాలు అందిన తర్వాత సభముందు ఉంచబడగలవని అన్నారు.

ఎస్-ఆర్-సి. నివేదికదృష్ట్యా ఈ ముఖ్యకాలంలో నియమింపబడేప్రభుత్వఉద్యోగుల నియామకాల ధృవపరచడం విషయమై రాష్ట్రజనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఎట్టినర్క్యులర్‌ను జారీచేయలేదని, ప్రభుత్వపు కొన్నిశాఖలలో అయిదుసంవత్సరాలనుండి పనిచేస్తున్న ఉద్యోగులు కొందరున్నారని వారింకా పర్మినెంట్ చేయబడలేదని తెలిపారు రావుగారు.

రెవెన్యూమంత్రి రంగారెడ్డిగారు ఒకప్రశ్నకు సమాధాన మిస్తూ 1953-4 లో తెలంగాణాలోభూమి లిస్తు రు. 25 051 6 మరాట్వాడాలో రు. 1973 474 కర్నాటకంలో రు. 10082250 వసూలు అయినదని తెలిపారు.

29న తేదిన ఘనవైద్యునిరాక

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతులు ప్రపంచప్రఖ్యాత "నవరత్న కల్ప" కనిపెట్టిన వారు హైదరాబాద్ వచ్చుచున్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి విజయవాడ, గుంటూరు, మద్రాస్, బెంగుళూరు, మైసూరు, కోయంబుత్తూరు, మధుర, తిరుచునాపల్లి, తంజావూరు, సేలం, కాలికట్, ఎర్నాకులం, త్రివేంద్రం, నాగర్ కోయిల్, తిరునల్వేలి, కొట్టాయమ్ల నుండి వచ్చుచున్నారు.

హైదరాబాదులో
ప్రతినెల 29 వతేదీన
తాజ్ మహల్ హోటల్,
కింగ్ కోఠీరోడ్, ఫోన్: 6591.
ఉ॥ 9-30 నుండి 12-30 వరకు సా॥4-0 నుండి 7-30వరకు వారిని కలుసుకొని సలహాపొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్నకల్ప" వాడండి.

రవలు, రత్నములు. ముత్యము పగడము పచ్చ, గోమేధికము, నీలము నీలమణి, వగైరా తొమ్మిది విలువ గలరాళ్లు కలిసినని.

దీర్ఘవ్యాధులు నిర్మూలమునకు:- గుండెజబ్బు, హిస్టీరియా. నరములలో మొలలు ఉబ్బసము పటుత్వము, అతిమూత్రవ్యాధి. అతిమరుపు, నెత్తురు చెడిపోవుట. మజీర్ణవ్యాధి.

ఈమందు ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని క్యాంపుల అడ్రసులకు మరియు ఉచిత లెటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa-
Pharmacy
Jullundhar City (India)

గాంధీ : లెనిన్

ఒకేమాదిరి నాయకులని
మార్షల్ బుల్గానిన్ శ్రద్ధాంజలి

బొంబాయి, నవంబరు 25

రష్యాప్రధాని నికోలాయ్ బుల్గానిన్ మహాత్మా గాంధీని, లెనిన్ను పోల్చి ఒకేస్థాయి గౌరవమిచ్చి ప్రసంగించారు.

ఇరువురు నాయకులు పోరాడిన విధానాలు విభిన్నమైనవైనప్పటికీ వారు కలోనియలిజంపై కావించిన దండయాత్రలో ఏకోన్ముఖులేనని బుల్గానిన్ అన్నారు.

నిన్న బొంబాయి కౌన్సిల్‌నన్నా సభలో మాట్లాడుతూ బుల్గానిన్ మీదేశంలో మహాత్మా గాంధి, మా దేశంలో లెనిన్ యీ గొప్ప దేశాల ప్రజలు కలోనియలిజాన్ని కూలద్రోయడానికు నాయకత్వం వహించి ప్రబోధించారని ఉభయ దేశాల ప్రజలూ శాంతి అభ్యుదయాల వైపు పురోగమించడానికి అనువుగా మార్గాలు నిరాటంకం కావించారని పేర్కొన్నాడు. (యు.పి.ఐ)

అఖిల భారత సాంఘిక విద్యా దినం

హైదరాబాద్, నవంబరు 25

అఖిలభారత సాంఘిక విద్యా దినాన్ని డిశంబరు 1వ తేదీన వైభవంగా జరుపవలసిందని కోరుతూ, విద్యాశాఖ డైరెక్టరు అన్ని ఉన్నత పాఠశాలాధిపతులను, వయోజన విద్యాకేంద్రాలు, సాంఘిక విద్యా కేంద్రాల నిర్వాహకులను కోరారు.

ఈ సాంఘిక విద్యా దినం నాడు గ్రంథాలయాలు స్థాపించి, వయోజనవిద్యా సారస్వత ప్రదర్శనలు ఏర్పాటుచేసి ప్రజలకు వయోజన విద్యాప్రాధాన్యాన్ని సభలద్వారా తెలుపాలనికూడా సూచించబడింది. ప్రభాతఫేరీలు జరుపాలని, వయోజనులమధ్య ఆటలపోటీల నిర్వహించాలనికూడా ఆదేశాలు పంపబడ్డాయి. వివిధప్రాంతాలలో నాటికలు, నాటకాలు మున్నగు ప్రదర్శనలు ఏర్పాటు కావించబడాలి. ప్రతి హైస్కూలు, మిడిల్ స్కూల్‌కు సంబంధించి ఒక వయోజన విద్యా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని సూచించబడింది.

మన్మథ నం॥ కార్తిక శు॥ ద్వాదశి
తె. 4-26 లేవ. రా. 8-42
ఉ. వ. 8-53మొ; 10-27 వరకు.
దినం 27-45
సూ. ఉ. 6- 2; సూ. అ. 5- 2.
(వైష్ణవ, మాధ్వ ఏకాదశి)

నిజమైన స్వరాజ్యం

గ్రామీణులు తమ కాళ్ళపై తాము నిలబడవలెను. ఇదియే నిజమైన స్వరాజ్యము. గ్రామంలో గ్రామశక్తి గలదు. అందులోనుంచే అక్కడ పైసలు పుట్టుక వస్తున్నవి. గ్రామానికి అవసరమైన వస్తువులన్నీ గ్రామంలో ఉత్పత్తి కాగలవు. వస్త్రం అక్కడే తయారవుతుంది. ఇల్లు అక్కడే సిద్ధము కాగలదు. కొంచెమో, గొప్పో, వెలుపలినుంచి సాయం కావలసి వుంటే, అదీ లభిస్తుంది. కాని గ్రామం తన శక్తితోనే అధికాంశం పనులు నడిపించుకోవలెను.

—వినోబా.

గోలకొండ
పత్రిక
ఫోన్ నెం. 3280

1955 నవంబర్
26 శనివారము

ఎస్. ఆర్. పి. విలేఖరి:
వివిధ స్టేట్ల వైఖరి

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నివేదిక ప్రచురితమైన నాటినుండి అన్ని స్టేట్లలో పెద్ద కోలాహలం ప్రారంభమైంది. రాష్ట్రాల పునర్నిర్మాణము జరగాలని అందరూ కాంక్షించి, కమిషన్ నియామకం జరుగగానే మిక్కిలి యోగ్యులైనవారు నియమించబడినారని శ్లాఘించి యిప్పుడీ విధంగా తీవ్రమైన వాగోపవాదాలలోకి దిగుట చూస్తే మనమింకా ప్రజాస్వామ్య విధానాన్ని యెంతో నేర్చుకోవలసి యున్నట్లు స్పష్టము కాగలదు. నివేదికలో మార్పులు కావాలని ఒకరు ఆందోళన ప్రారంభిస్తే గత్యంతరము లేక కమిషన్ సిఫారసులను అమలు పరచ వలసిందనికూడ ఆందోళన చేయవలసి వస్తున్నది. నివేదిక వెలువడక ముందు కాంగ్రెస్ అగ్రనాయకులు ప్రజలందరు సిఫారసుల వ్యతిరేకంగా ఆందోళన గావించక వానిని యథాతథంగా స్వీకరించవలెనని చెప్పియుండిరి. కాంగ్రెస్ హైకమాండువారే బొంబాయి మున్నగు రాష్ట్రాల విషయంలో మార్పులు కలిగించుట వలన ఆందోళన సాగించి యేదైనా సాగించవచ్చుననే భావము ప్రజలలో వ్యాపించి పోయినది. అందుచే మొత్తం సమస్యలను సులభంగా సాధించుటకొక్కటే మార్గం కానవస్తున్నది. అది కమిషన్ సిఫారసులను యథాతథంగా అనులుపరచుట.

బడంబడిక కుదరక ప్రత్యామ్నాయ సూచన లేనిచో కమిషన్ సిఫారసులనే అమలు పరచగలమని పండిత నెహ్రూ యెన్నో పర్యాయములు స్పష్టముగా తెలియజేసి యున్నారు. చిట్టచివరకు అట్లే జరుగ గలదని యిటీవల జరుగుచున్న సంఘటనలు తెలియజేస్తున్నవి. లేనిచో పెద్ద సమస్యలు లేని ప్రాంతాలలోకూడ ఆందోళన ప్రారంభమై ఇండియా ప్రభుత్వానికి పెద్ద తలనొప్పి కలుగగలదు.

బొంబాయిలో జరిగిన సంఘటనలు, వింధ్య ప్రదేశ మంత్రులపై జరిగిన దౌర్జన్యాలు దేశ గౌరవాన్ని పెంపొందించవు. కేంద్ర కాంగ్రెస్ వారు తాము కమిషన్ సిఫారసులను ఖచ్చితముగా అమలుపరచ గలమని స్పష్టంగా తెలియజేస్తే ఆందోళనకు అవకాశం లేకుండా పోగలదు. ఒక సమస్యపై అన్ని పార్టీలను మెప్పించుట సాధ్యంకాదు. కమిషన్ నివేదికను ఒక ప్రాంతంలో మెచ్చుకొన్నవారు మరొక ప్రాంతములో విమర్శించుట జరుగుచున్నది.

ఈ రెండు మూడు దినముల నుండి పార్లమెంటు లాబీ వర్గాలలో వెలువడే అభిప్రాయాలను గమనిస్తే కమిషన్ నివేదికను యథాతథంగా అమలు పరచే అవకాశాలు అధికంగా నున్నట్లు గ్రహించనగును. పార్లమెంటు అదే విధంగా తీర్మానిస్తే అనేక వాదోపవాదాలు దూరంకాగలవు.

సోవియట్ రష్యా ఇదే తీరున మనవలసిందే

అలాగే కాపిటలిజానికికూడా ప్రపంచంలో స్థానముందని కృశ్చేవ్

బొంబాయి, నవం 25

"మాకు కాపిటలిజంలో నమ్మకమున్నా లేకపోయినా, మా ప్రతికక్షులు మా విధానాన్ని విశ్వసించినా లేకున్నా సోవియట్ యూనియన్ ఇలాగే మనగలదు. ఇందుకు ఎవరి అనుమతి మాకు అక్కరలేదు" అని నికితా కృశ్చేవ్ గత రాత్రి ఇండో సోవియట్ సాంస్కృతిక సంఘం వారేర్పాటుచేసినవిందునందర్భంలో మాట్లాడుతూ హెచ్చరిక చేశాడు.

సహజీవన సిద్ధాంతాన్ని గురించి ప్రస్తావించి కృశ్చేవ్ మన దేశాలన్నీ ఒకే గోళంలో మనవలసిఉన్నందున ఒకరి ప్రక్కన ఒకరం జీవించవలసినదేగాని అంతకు మించినగత్యంతరంలేదు అని పేర్కొన్నాడు.

సోవియట్ యూనియన్ శాంతినే కోరుతున్నది. ఎవరైనా మా వద్దకు శత్రువుగా వచ్చినటయితే అనవసరముచెత్తను ఇల్లాలు చెత్తకుండీలో పారేసినట్లు సోవియట్ యూనియన్ వారిని దూరంగా త్రోసిపారేస్తుంది అని కృశ్చేవ్ పునరుద్ఘాటించాడు. దురాక్రమణదారులు మరో యుద్ధాన్ని తలపెట్టడానికి వీలులేకుండా శాంతికాముకులు బలపడికృషిచేయాలని కృశ్చేవ్ కోరాడు.

కృశ్చేవ్ యీ సమావేశంలో ఎటువంటి దాపరికము లేకుండా తాను స్నేహితులమధ్య సంఘర్షణమైన తమ విధానాన్ని నెల్లడిస్తున్నానని ఇదికొంత కటువుగాఉండవచ్చునని కూడా అన్నాడు.

'సహజీవనం ప్రకారం సోషలిసు సమాజమూ కాపిటలిస్టు సమాజమూ మనవలసినదే. నాకు కాపిటలిజం అంటే ఇష్టంలేదు. అంతమాత్రాన కాపిటలిజం ప్రపంచంలో ఉండకుండా అంతర్ధానంకాదు. అలాగే సోషలిస్టు సమాజంకూడాను. ఎవరు ఏ విధానాన్ని నమ్మినా నమ్మకున్నా యీ ప్రపంచంలో అన్నీ అనువుగా మనవలసియే ఉంటుంది. సోషలిస్టు సమాజం ఒక్క రష్యాలోనేలేదు. అనేక ప్రజాస్వామ్య రాజ్యాలు యీ నాడు సోషలిజాన్ని వరిస్తున్నాయి. మీ భారత ప్రధాని మీ దేశంలో సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలను కుంటున్నారు. కాని ప్రపంచసోషలిజం అంటే మన అభిప్రాయాలమధ్య కొంతభేదం ఉన్న మాట నిజం. అయినా మీ ఆశయాలను మేము అభినందిస్తున్నాం" అని కృశ్చేవ్ తన ఉపన్యాసంలోపేర్కొన్నాడు. (యు-పి-ఐ)

"పాకిస్థాన్ ప్రతిజ్ఞ"

కాశ్మీర్ విషయమై గవర్నర్ జనరల్ 'హెచ్చరికలు'

కరాచీ, నవంబర్ 25

"కాశ్మీర్ ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో వారికి అండగా నిలవడానికి పాకిస్థాన్ ప్రతిజ్ఞ స్వీకరించింది. ఇందుకోసం పాకిస్థాన్ ఏత్యాగానికైనా సిద్ధమే" అని పాకిస్థాన్ గవర్నర్ జనరల్ ఇస్కందర్ మీర్జా గత రాత్రి అసోసియేట్ కౌన్సిల్ ఛేంబర్ వార్షికసమావేశంలోమాట్లాడుతూ అన్నాడు.

తామెంతప్రయత్నించినా ఇండియాఅడ్డుపుల్లలవల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారం కాలేదని ఇస్కందర్ మీర్జా ఆరోపించాడు. కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయపు హక్కును అనులుపరచేందుకు విధానాలనుఆలో[illegible] ఉభయపక్ష కాశ్మీర్ సమావేశం జరుగనున్నదనీ యీ కాశ్మీర్ సమస్య సత్వర పరిష్కారానికిగాను పాకిస్థాన్ ప్రజలు కాశ్మీరీయులకు వాగ్దానంచేసిఉన్నారనీ మీర్జా అన్నాడు.

పాక్ ఆఫ్గన్ దేశాల సౌభ్రాత్రానికే తాము వాంఛిస్తున్నామనీ అయినా పాకిస్థాన్ సరిహద్దుల విషయమై ఎవరేమిఅన్నా సహించేది లేదనీ ఇస్కందర్ మీర్జా పేర్కొన్నాడు. (యు- పి- ఐ)

సీతాదేవిపై విడాకుల దావా

బొంబాయి, నవంబర్ 25

బరోడామాజీరాజు సర్ ప్రతాప సింగ్‌రావు గైక్వాడ్ బొంబాయి నగర సివిల్‌కోర్టులో హిందూ వివాహచట్టంప్రకారంప్రస్తుతంఫ్రాన్స్‌లో నివసిస్తున్న తనభార్య సీతాదేవి గైక్వాడ్‌నుండి విడాకులనుకోరుతూ దావావేసినట్లు తెలుస్తున్నది.

సీతాదేవిని 1943 లో వివాహం చేసుకొన్న ప్రతాపసింగ్ ఆమెద్వారా ఒకకుమారుని కన్నారు. వారిరువురు 1951 వరకు కాపురం చేసినరాళ్ళే.

కర్నూల్‌లో హర్తాల్

విశాలాంధ్ర వద్దని

కర్నూలు, నవం 23

ఈ దినం యిక్కడ తెలంగాణా ఆంధ్రనాయకులు సత్వరవిశాలాంధ్ర నిర్మాణమును గురించి ఒడంబడికలు చేసుకొను సందర్భంలో సత్వర విశాలాంధ్ర నిర్మాణమును నిరసిస్తూ యీ రాజధాని నగరములోగల ప్రముఖ వ్యాపార సంస్థలన్నియు హర్తాల్ చేసినారు. ఈ దినము ఉదయము నుండి అన్ని సంస్థల దుకాణములన్నియు పూర్తిగా మూయబడినవి. సాయంత్రము గొప్ప బహిరంగసభ కూడ ఏర్పాటు చేసినారు. క్లాత్ మర్చంట్సు అసోసియేషన్, షరాఫ్ మర్చంట్సు అసోసియేషన్ దళాలి మండి అసోసియేషన్, కిరాణము మర్చంట్సు అసోసియేషన్, టైలర్స్ అసోసియేషన్, హోటల్స్ అసోసియేషన్ హర్తాల్‌లో పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో క్షయవ్యాధి సర్వే

భారతీయ వైద్య పరిశోధక మండలి పూనిక

న్యూఢిల్లీ, నవం 25

నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా మంత్రులు యీ దినపు సమాచారాన్ని సభ్యులకు అందజేశారు:

ఉద్యోగుల ప్రభుత్వ భూమి పథకం దేశమంతటా మరో 37 కేంద్రాలకు 1955వసంవత్సరంలో విస్తరింపబడుతుంది.

1951 నుండి 1955 మార్చి వరకు గల వ్యవధిలో 31.45 కోట్ల విలువతో తయారైన 317 కొత్తరైలు బోగీలు రైల్వేల మీద నడుపబడుతున్నాయి.

ఈయేడాది భారత దేశంలోని క్షయవ్యాధి వివరాలను సేకరించేందుకు భారతీయ వైద్య పరిశోధక మండలివారు ఆరు ప్రాంతాల్లో ఎంపిక చేసుకొని సర్వే ప్రారంభించారు. ఆప్రాంతాలివి: ఢిల్లీ, పాట్నా, కలకత్తా, హైదరాబాద్, మదనపల్లి, త్రివేంద్రం.

1953 అక్టోబరునుండి ఒక చివరి నుండి మరోచివరవరకు నడుపడానికి వీలైన పూర్తి ఎయిర్ కండిషన్‌గల మూడవక్లాసు జనతా ఎక్స్‌ప్రెస్ రైలును నడిపి చూడాలని కేంద్రం తలపెట్టింది.

అమెరికా తనసరతులను పునర్నిర్వచించినందున వాటికి ఆమోదించక భారత ప్రభుత్వం అమెరికా నుండి నెయ్యి దిగుమతిని ఆపుదల చేయ నిశ్చయించింది.

1956 మార్చివరకు బకాయలు పడిన టెలిఫోన్ బిల్లుల విలువ 22½ లక్షలు, ప్రభుత్వోద్యోగులై ఉండి బకాయలు పెంచినవారి నుండి యీ బకాయలు వసూలుచేయడానికి ప్రత్యేకచర్యలుతీసుకోబడుతున్నాయి.

తెలంగాణ సభ్యులే అసెంబ్లీలో ఓటు చేయాలి

కాంగ్రెసు శాసనసభాపార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ జె. వి. అభ్యర్థన

హైదరాబాద్, నవం 25

హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెసు శాసనసభాపార్టి కార్యవర్గం నేటి ఉదయం అసెంబ్లీ హాలులో ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతలో సమావేశమైనది. ఈ సమావేశం రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను పరిశీలించడానికి సమావేశ పరచబడిన శాసనసభముందున కార్యక్రమాన్ని పరిశీలించినది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు గారుకూడ ఈ సమావేశానికి హాజరైనారు.

రేపు పార్టి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసి ఓటింగ్ కార్యక్రమం సత్వరమే విశాలాంధ్రం ఏర్పడాలంటూ శ్రీ పాగ పుల్లారెడ్డి నోటీసు యిచ్చిన తీర్మానాన్ని పరిశీలించాలని నిర్ణయించినది. కాంగ్రెసు సభ్యులకు ఈ విషయమై పార్టినాయకుడు ఆదేశం (విప్) యిస్తారో లేదో యింతవరకు స్పష్టంకాలేదు. ఇవ్వవచ్చునని యు-పి-ఐ విలేఖరి వ్రాస్తున్నాడు.

విశాలాంధ్ర తీర్మానంపై శాసనసభలోని తెలంగాణ సభ్యులే ఓటు చేయాలని సభఅంతయూ ఆ ఓటింగ్‌లో పాల్గొనరాదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పినట్లు తెలుస్తున్నది. తన ఓటును చేసేహక్కు ప్రతి సభ్యుడికీ ఉన్నదని కొందరు సభ్యులు అన్నారట.

ఈ లోగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గంనుండి నిర్దిష్టమైన ఆదేశం రాగలదనిఆశించబడుతున్నది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విశాలాంధ్ర ఏర్పడాలని తీర్మానించినందున అధిష్ఠాన వర్గంనుండే మరో ఉత్తర్వు అనవసరమని విశాలాంధ్ర వాదులైన సభ్యులు వాదిస్తున్నారు. (యు-పి-ఐ)

'కమలా నగర్'

నెహ్రూ జయంతిలో
నూతన గ్రామం

హైదరాబాద్, నవం 25

ప్రధానిపండిత్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరుపుకొనడంలో గుల్బర్గా జిల్లా ఆలంద్ తాలూకాలో 'కమలా నగర్" అనే గ్రామం ఏర్పాటయినది. ఈ గ్రామంలో పర్యటించవలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధీని ఆహ్వానించడానికి గ్రామస్థులు నిర్ణయించారు.

భీమానదీతీరాన చాల అనారోగ్యకరంగానున్న కొతను గ్రామస్థులు బహిష్కరించారు.

(యు.పి.ఐ.)

వరంగల్ కళాశాల భవన నిధి

15 వేల వరకు వర్తకులు, కమిషన్ ఏజంట్ల విరాళం

వరంగల్, నవం 25

వరంగల్‌లోడిగ్రీకళాశాల భవన నిర్మాణానికిగాను నిధి సేకరించుటకు వరంగల్ కలెక్టర్ అనిల్ డే అధ్యక్షుడుగా కొందరు అధికారులు అనధికారులతో ఒకకమిటీ ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం వరంగల్ కళాశాల స్థలం నరిపోని ఒక చిన్న భవనంలో ఉంది.

స్థానికవర్తకులు, కమిషన్ ఏజంట్లు కళాశాల నిధి కొరకు 15 వేలు విరాళ మిచ్చారు.

భూదాన పదయాత్ర

15 రోజులలో 700 ఎకరాల భూమి సేకరణ

హైదరాబాద్, నవం 25

శ్రీశ్రీనివాసరావు అక్టోబరు 28వ తేదీన ప్రారంభించినభూదాన "పాదయాత్ర" కాలంలో 15 రోజులలో 150మైళ్ళు నడచి 43 గ్రామాలలో 200మంది దాతలనుండి 700 ఎకరాల భూమి సేకరించడం జరిగింది.

ఈ పాదయాత్రలో పాల్గొని సమావేశంలో ప్రసంగించిన వారిలో స్వామీ రామానంద తీర్థ, ఎం. పి. విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సంగెం లక్ష్మీబాయి, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జె. వి. నర్సింగరావు, హైదరాబాద్ రాష్ట్ర భూదాన సమితి కన్వీనర్ శ్రీఉమ్మెత్తల శేషవరావు, శ్రీరాంకిషన్ భూత్ ఉన్నారు.

సర్వసేవాసంఘ పత్రిక "భూదాన్" ప్రకారం 34,594 ఎకరాల భూమి 1955 అక్టోబర్ 31 తేదీలోగా హైదరాబాద్ రాష్ట్రంలో 7529 కుటుంబాలమధ్య పంపిణీచేయబడింది. అదేకాలంలో ఐదుగురు సంపత్తి దానం చేశారు. దానివివరం సంపత్తిదానానికి రు.4230-8-0

ఉభయ నగరాల్లో ఫుల్ అండ్ ఫైనల్ హర్తాళ్

క్రమశిక్షణతో శాంతియుతంగా ప్రజావాంఛ వెల్లడి

హైదరాబాద్, నవం 25
(మావిలేఖరి)

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నివేదికను యీవేళ రాష్ట్ర శాసనసభ చర్చకు తీసుకుంటున్న సందర్భంగా శాసనసభ్యులకు ప్రజావాంఛితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణమేనని తెలియజెప్పుటకుగాను ఉభయ నగరాలలో శాంతియుతంగా సంపూర్ణమైన హర్తాళ్ జరిగింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రనిర్మాణాన్ని కోరుతూ ప్రజావాంఛను వ్యక్తపరిచే వాల్‌పోస్టర్లు అనేక కీలక స్థానాలలో అంటించబడ్డాయి. ప్రజలు నగరంలో 1:4 వ సెక్షన్ ఉన్నందున క్రమశిక్షణతోను ప్రశాంతితోను హర్తాళ్‌ని నిర్వహించారు.

నేడు విద్యార్థులుకూడా హర్తాళంలో పాల్గొన్నారు. కళాశాలలు మూసివేయబడ్డాయి.

ఉభయ నగరాలలోనూ పోలీసు బందోబస్తు మాత్రం ఏర్పాటుచేయబడింది.

నేడు ఉభయనగరాలలో జరిగినటువంటి సంపూర్ణమైన హర్తాళ్ ముప్పైన్నాడు జరుగలేదు. నికింద్రాబాద్ నగరంలో పాన్‌దుకాణాలు, సిగరెట్ దుకాణాలతోసహా అన్ని వ్యాపార సంస్థలు, కాఫీహోటళ్ళు మూసివేయబడ్డాయి. పౌరులు 144 సెక్షన్‌ను ఏమాత్రం ఉల్లంఘించకుండా క్రమశిక్షణతో మెలిగారు.

హైదరాబాద్ నగరంలో కూడా సుల్తాన్‌బజారులోగల కొందరు విశాలాంధ్రవాదుల దుకాణాలు ఒకటి రెండు మినహాయించి అన్ని దుకాణాలు, వ్యవస్థలు, హోటళ్ళు మూసివేయబడ్డాయి. ఈ హర్తాళ్ ప్రయత్నాలుకూడా స్వయముగా ఎవరికివారే చేసుకున్నారుగాని ముచ్చుకు పికెటింగ్ అంటూ సాగినట్లు కానరాలేదు.

నేడు విశాలాంధ్ర వ్యతిరేకంగాగాని, అనుకూలంగాగాని ఎట్టి ఊరేగింపులు లేవడీయబోవడం లేదని ఆయాసంస్థలవారు ప్రకటించినప్పటికీ సముచిత రక్షణచర్యగా ఉభయ నగరాలలో సాయుధ పోలీసు దళాలు సిద్ధంగా ఉంచబడ్డాయి. అసెంబ్లీ ప్రాంతమంతా తీవ్రంగా పోలీసురక్షణ పర్యవేక్షణలక్రింద ఉంచబడింది.

నికింద్రాబాదు విద్యార్థి యూనియన్, తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు వివిధ కళాశాలల, పాఠశాలల ప్రతినిధులతో కూడి ప్రతి విద్యాలయానికి వెళ్ళి విద్యార్థులను ప్రశాంతంగా హర్తాళ్ జరపాల్సిందిగా విజ్ఞప్తిచేసి ఉన్నందున నేడు విద్యార్థులు తరగతులకు వెళ్ళకుండా ప్రశాంతంగా విజయవంతంగా సమ్మె జరిపారు.

భారత నౌకా శాఖ

1962 కు పూర్తిగా భారతీయ నిర్వహణ

న్యూఢిల్లీ, నవం 25

రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలోడిప్యూటీరక్షణమంత్రి శ్రీసురజిత్ మజీదియా నిన్న ఒక ప్రశ్నకు జవాబిస్తూ భారత నౌకాదళం 1962 నాటికి పూర్తిగా భారతీయుల నిర్వహణలోనే నడువగలదని తెలిపారు.

క్రమంగా నౌకా శాఖలో భారతీయులను అధికం చేస్తున్నామంటూ ఆయన 1949లో 129 బ్రిటిష్ అధికారులుండేవారనీ యిప్పుడు చీఫ్ నౌకాధికారిగా ఉంటున్న వైస్ మార్షల్ కార్లిక్ మాత్రమే ఆఖరు బ్రిటిష్ అధికారిఅనీ తెలిపారు. నౌకాశాఖకు చెందిన అన్ని శిక్షణ విభాగాలూ ప్రస్తుతం భారతీయుల చేతనే నిర్వహింపబడుతున్నాయని శ్రీ మజీదియా అన్నారు.

వరంగల్‌లో 300 విద్యార్థుల అరెస్టు

తెలంగాణదినోత్సవసందర్భంగా విద్యార్థుల వాంఛను ప్రతిబింబిస్తూ తీర్మానం

వరంగల్, నవంబరు 25

తెలంగాణవిద్యార్థిఫ్రంట్ పిలుపు ననుసరించి నిన్న వరంగల్ విద్యార్థులు తెలంగాణదినోత్సవాన్ని విజయవంతంగా జరిపారు. ప్రతిఇంటిపైన విశాలాంధ్రకు నిరసన తెలుపుతూ నల్లజండాలు ఎగురవేయబడ్డాయి.

4 వేలమంది విద్యార్థులు సమావేశమై ప్రత్యేకతెలంగాణవాంఛను వ్యక్తపరుస్తూ తీర్మానించదలచగా పోలీసులు 50 మందిని అరెస్టుచేశారు. దీనితో 30 మంది ఒక జట్టుగా విద్యార్థులు సత్యాగ్రహం ప్రారంభించి ప్రత్యేకతెలంగాణ నినాదాలు కావించారు. పోలీసులు వరుసగా ఇటువంటిజట్టులను ఆరింటిని అరెస్టు చేశారు.

కాగా నిన్న వరంగల్లులో ప్రత్యేకతెలంగాణ దినోత్సవసందర్భంగా 300 విద్యార్థులు అరెస్టు కాబడినారు. మిగిలినవారు శ్రీ ఎ. సుదర్శనరావు (ఎల్. ఎల్. బి ఫైనల్ విద్యార్థి) ప్రత్యేకతెలంగాణ తీర్మానమును చదివివినిపించినతర్వాత శాంతియుతముగా చెదరిపోయారు.

నాగులవంచ (ఖమ్మంతాలూకా) హైస్కూలువిద్యార్థులు నిన్న సమావేశమై ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడాలని తీర్మానంచేశారు.

మహబూబునగరం పట్టణములోని హైస్కూలు, మిడిల్‌స్కూలు విద్యార్థులు నిన్న "ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము కావాలి" అని నినాదములు చేస్తూ నగరములోని ముఖ్య వీధులంతా ఊరేగింపు జరిపారు.

విద్యార్థుల ఉద్యమంవట్ల సానుభూతిని ప్రకటిస్తూ నగరంలోని, దుకాణములన్నియు మూసివేయబడినవి. ఊరేగింపు తర్వాత పురపాలక సంఘ మైదానములో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. ఉపన్యాసముల అనంతరము ఫజలలీ సంఘ నిఫారసులను ఆమోదిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పడాలె అంటూ తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరింపబడినది. ఈ సమావేశమున 5000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గంపేట శ్రీ॥ పాఖాల్ వర్తక సంఘము అత్యవసర సమావేశము 24 వ తేదీన శ్రీ సోమ నారాయణగారి అధ్యక్షతన జరిగెను. ఇందు ఫజలలీసంఘంనివేదికనుబలపరచుచు ప్రత్యేక హైదరాబాద్ రాష్ట్రమునే కోరుచూ సర్వ సమ్మతముతో తీర్మానము ఆమోదింపబడెను. విశాలాంధ్రకు నిరసన సూచకముగా మొత్తము వర్తకులు హర్తాళ్ళము జరిపిరి. మరియు ఇతర స్థానిక సంస్థలతో కలసి ఒక తాలూకా తెలంగాణా నడవన్ను ఏర్పాటుచేయుటకు తీర్మానించింది కూడా.

గూడూరు గ్రామములో (పాఖాల తాలూకా) కాంగ్రెసు సమితి కార్యవర్గ సమావేశము శ్రీ. కె. కుమారయ్యగారి అధ్యక్షతన 13 వ తేదీన జరిగెను. ఇందు ఎస్. ఆర్. సి. రిపోర్టును బలపరుచుచు పరిసర మహారాష్ట్ర కన్నడ జిల్లాలలోని తెనుగు ప్రాంతాలతో కూడిన హైదరాబాదు రాష్ట్రము కోరుచు ఏకగ్రీవముగాతీర్మానము కావింపబడెను. అదేరోజు సుమారు పరిసర గ్రామాల ప్రజలు గొప్ప ఊరేగింపు లుతీసి విశాలాంధ్ర అక్కరలేదు. ప్రత్యేక హైదరాబాదు కావాలెఅంటూ నినాదములు చేసిరి.

ప్లెబిసైట్ వివాదం ఉత్తుబూటకం

కాశ్మీర్ భవిష్యత్తును ప్రజలేనాడో నిర్ణయించారని బక్షీ గులాంమహ్మద్

శ్రీనగర్, నవం 25

కాశ్మీర్‌లోవినవస్తున్న ప్లెబిసైట్ నినాదం ఉత్తుబూటకమని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ ఇటీవలగా ఒకబహిరంగ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించాడు. మారిన ప్రస్తుత పరిస్థితులలోకాశ్మీరునుగురించి ఇటువంటి నినాదాన్ని లేవదీయడం హాస్యాస్పదమని గులాంమహ్మద్ తీవ్రంగా నిరసించాడు.

భారతదేశంలో కాశ్మీర్ లీనీకరణ ప్రజాభిప్రాయాను కూలంగా జరిగిన దర్యయేనని ప్రపంచంలో ఏశక్తిగాని యీ లీనీకరణను ఛేదించజాలదని గులాంమహ్మద్ ఉచ్చరించాడు. కాశ్మీర్ ప్రజలు లీనీకరణపై ఏనాడో నిర్ణయం తీసుకున్నారు కాపున ఇది కాశ్మీర్ ప్రజల సమస్య కానేకాదని కాశ్మీర్ ప్రధాని పేర్కొన్నాడు.

బాలల సర్వతో ముఖాభివృద్ధి

విద్యామంత్రి ఎక్బోటే అభిభాషణ

హైద్రాబాద్, నవం 25

అఖిలభారత శిశు వారోత్సవాల సందర్భంగా నిన్న సాయంత్రము ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బాలలమధ్య జరిగిన ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను పంచిపెట్టుతూ విద్యామంత్రి శ్రీ ఎక్బోటే బాలబాలికల అభివృద్ధిని శాస్త్రీయంగా సక్రమంగా సాధించే బాధ్యత సమాజంమీద కలదన్నారు. బాలల సర్వతో ముఖాభివృద్ధికి ఆటస్థలాలు, విద్యావిజ్ఞానదాయక చలనచిత్రాలు, ఆటలు మున్నగు వాని అవసరాన్ని ఆయన వక్కాణించారు.

భారత శిశుసంక్షేమ కౌన్సిల్ హైద్రాబాద్ శాఖవారికి, సాంఘిక సేవాశాఖవారికి అభినందనలు తెలుపుతూ శ్రీ ఎక్బోటే బాలబాలికల విద్యాదాయక చలనచిత్ర విభాగాలకై అన్ని జిల్లా బోర్డులకు 6 వేలు మంజూరైనట్లు తెలిపారు.

భారత శిశుసంక్షేమశాఖ అధ్యక్షుడు కల్నల్ వాఘ్మో శిశు సంక్షేమ కార్యకలాపాలను వివరించారు. గౌరవ కార్యదర్శి కె. ఎ. గఫూర్ కృతజ్ఞతలతో ఉత్సవాలు ముగిశాయి. (ఎ.ఎన్.ఎస్.)

పొదుపునకు ఉపయోగించండి.
COALSITE
అవిత వేడి నిచ్చుటకును.
సంసారములకును,
హోటలులకును, కర్మాగారములకును,
smokeless fuel
వివరములకు ధరలకు
ఉప్పల్‌రోడ్, హైద్రాబాద్
CENTRAL LABORATORIES FOR SCIENTIFIC & INDUSTRIAL RESEARCH.
'ఏ' గ్రేడ్ కోల్ సైట్
కుటుంబములకు మరియు కర్మాగారములకు తగియున్నది.
బి. జి. రు. 1-0-0 కు 9 సేర్లు:
" 2-15-0 " 28 " (1 హండ్రెడ్వెయిటు)
" 5-14-0 " 56 " (హండ్రెడ్వెయిటు)
ప్రతిచోట దొరుకును.
ABA

గోవా స్వాతంత్ర్య సమరంలో అసువులర్పించిన రామం, జగన్' ల (విద్యార్థులు) స్మారకనిధికై
26-11-55 శనివారం రాత్రి గం. 9 లకు
సిటీ కాలేజీ హాలులో
రెవెన్యూమంత్రి శ్రీ రంగారెడ్డిగారి అధ్యక్షతన
అమర్ ఆర్ట్ థియేటర్సు (హైద్రాబాదు) వారిచే
"మత సామరస్యం కోసం ఆత్మబలిదానం చేసిన పూజ్య బాపూజీకి"
ఆచార్య "ఆత్రేయ" అంకిత మొనర్చిన
"ఈనాడు"
[నాటకము]
మరియు
ఆర్.టి.డి. ప్రైవేటుస్కూలు బాలికాబృందంచే
నృత్య ప్రదర్శనములు
రేట్లు:- రు. 2-0-0 రు. 1-0-0

12 వ సంయుక్త వారము.
నేషనల్ ఆర్ట్సువారి
"జయసింహ"
(తెలుగు)
తా: అంజలి, ఎన్. టి. రామారావు, వహీదారహమాన్.
చిత్రా & రహత్ మహల్
సికింద్రాబాదు. హైద్రాబాదు.
నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥
(Trupix.) ఫ్రియా రిలీజ్.

ప్రత్యేక తెలంగాణ వాంఛ

హైద్రాబాద్, నవం 25

అఖిల హైద్రాబాద్ హితరక్షా మండలి అధ్యక్షుడు ప్రత్యేక తెలంగాణ నిర్మాణాన్ని కోరుతూ ఒక ప్రకటన కావించారు.

వరంగల్ విద్యార్థుల యూనియన్ కూడా ప్రత్యేక తెలంగాణ నిర్మాణమునే కోరుతూ తీర్మానం కావించినది. కరీంనగర్ జిల్లా గంగపుత్రసంఘంవారు కూడ సమావేశమై ఎస్.ఆర్.సి. నివేదికను బలపరుస్తూ తీర్మానించారు.

ఖురోడీకి రష్యా ఆహ్వానం

బొంబాయి, నవం 25

సోవియట్ రష్యాలో పాలకేంద్రాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో స్వయంగా తెలుసుకోడానికిగాను వ్యావసాయికాభివృద్ధిని చూసి గ్రహించడానికిగాను సోవియట్ నాయకులు ఏరిమిల్క్ కాలనీలోని మిల్క్ కమిషనర్ శ్రీ డి. ఎన్. ఖురోడీని రష్యా పర్యటనకై ఆహ్వానించారు.

విశాలాంధ్ర సదస్సు; కొన్ని సత్యాలు

వరంగల్, నవం 25

ఇక్కడి అధికసంఖ్యాక ప్రజ "విశాలాంధ్ర సదస్సు ఇచట జరుపవద్దని కోరినప్పటికి, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు ఈమధ్య అందుకు పూనుకొన్నవి.

వలసవచ్చిన ఆంధ్రుల విశాలాలతోనే లంబాడీలకు, ఆమాయకపల్లె ప్రజానీకానికిరోజొక్కంటికి, 2-రు. చొప్పున బత్తెంయిచ్చి పైగా వారికి భూములు పంచియిస్తామని బూటకాలుచెప్పి సదస్సుకు జనాన్ని పోగు చేయడం జరిగింది.

విశాలాంధ్రి వాదులు, శాంతియుతంగా వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన 40వేల ప్రజానీకంపై సిటీ కాంగ్రెస్ ఆఫీసు మేడపైనుండి, నీళ్ళబిందె, రాళ్ళువిసరినట్లు ఆ బిందె పోలీసుల హస్తగతమైనట్లు తెలుస్తున్నది.

మొన్న వరంగల్‌లో జరిగిన వ్యతిరేక ప్రదర్శనలు కనివిని ఎరుగనంత పెద్దవిగా జరిగినవి. ఈ వ్యతిరేక ప్రదర్శనలో, స్థానిక 25 సంస్థలు, వరంగల్‌లోని జనసమంతా కొద్దినుండి స్త్రీలు మినహా చిన్న పెద్దఅనే తారతమ్యంలేకుండా 40వేలజనం, స్టేషన్ రోడ్డుకు కదలివచ్చింది. విశాలాంధ్ర సదస్సు ఆవరణ ముందు శాంతియుతముగా వ్యతిరేక ప్రదర్శనలు నల్లజండాలతో జర్పారు. వీరు విశాలాంధ్ర అక్కరలేదు; తెలంగాణా రాష్ట్రంకావాలి- ప్రజాభిమతం నెరవేరాలి, విశాలాంధ్రసదస్సునిఘ్నం కావాలి- కమ్యూనిస్టుపార్టి ముర్దాబాద్, అనే నినాదాలతోను, 20 వేల నల్లబాడ్జీలతోను, ప్రదర్శనల జరిపారు.

హయిద్రాబాద్ నుండి రైలులో దిగిన జైసూర్యగారిని తిరిగి పోవలసిందిగా ప్రదర్శకులుకోరగా వారు ఇష్టపడనందున పోలీసుబలంతో ముందుకు నడవటం మూలాన ప్రదర్శకులు రెచ్చిపోయినారు. ప్రజాభిమతాన్ని పాటించి వారు వెనుతిరిగిపోతే ఏమీ జరగకపోయేది.

ప్రదర్శకులు శాంతియుతంగా వెళ్ళుచుండగా సిటీకాంగ్రెస్ కార్యాలయంపైనుండిన కొందరు రాళ్లవర్షం ఆతర్వాత నీళ్ళబిందె ప్రదర్శకులపై విసిరివేయడంతో ప్రేక్షకులు రెచ్చిపోయి, రాళ్ల కుంభవర్షం కురిపించారు. ఇందులో ఇద్దరు కాంగ్రెస్ వాదులకు దెబ్బలుతగిలినవని తెలుస్తున్నది.

అయ్యదేవర నారి వరప్రసాదమే నేడు తెలంగాణములో అశాంతి పరిస్థితులకు దారిచూపించింది. అంతేకాదు ఈ అశాంతుల జ్వాలల కొడ కర్నూలుకు కూడా సోకింది. విశాలాంధ్రవాదులే ప్రజల ఉద్రిక్త పరచి ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు.

(స్వ. వి-)

సోవియట్ విదేశాంగ ఉపమంత్రుల చర్చలు

భారత ప్రభుత్వ విదేశాంగ శాఖాధికారులతో

న్యూఢిల్లీ నవం 25

సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమైకో, డిప్యూటీ విదేశ వాణిజ్యమంత్రి పాల్ కుమికిన్‌లు నిన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి ప్రధాని శ్రీ ఎన్. ఆర్. పిళ్ళై, ప్రధానకార్యదర్శి ఎస్. దత్‌లతో సంప్రదింపులు జరిపారు.

వీరిరువురూ బుల్గానిన్, కృశ్చేవ్‌లతోనే వచ్చారుగాని వారితో భారత దేశ పర్యటన కావించడం లేదు.

ఉభయ దేశాలమధ్యఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ తదితర రంగాలలో సహకారానికిగాను సోవియట్ నాయకులు వివిధ భారత దేశాధికారులతో జరుపదలిచిన సంప్రదింపుల ప్రాథమిక చర్యలునిన్న ప్రారంభమయ్యాయన్నమాట.

వచ్చేనెలలో సోవియట్ నాయకులు బర్మా పర్యటనకు వెళ్ళేముందు ప్రధాని నెహ్రూతో ఉన్నతస్థాయి చర్చలు జరిపేందుకు యీ ప్రాథమిక చర్చలు పనికిరాగలవని అభిజ్ఞులు భావిస్తున్నారు.

కృశ్చేవ్ వ్యవసాయ పశుపోషణ నైపుణ్యం

ఏరీ పాలకేంద్రం సందర్శన

బొంబాయి, నవంబర్ 24

ఇక్కడికి 10 మైళ్ళ దూరానగల ఏరీ పాలకేంద్రాన్ని యీ సాయంత్రం సోవియట్ నాయకులు దర్శించినప్పుడు నికితాకృశ్చేవ్ ఇష్టాగోష్ఠిలో ఆయన రాజకీయజ్ఞుడేకాక వ్యవసాయ పశువైద్య నిపుడనికూడా వెల్లడైంది.

రాష్ట్రప్రభుత్వమిక్కడ కమిషనర్ డి. ఎన్. ఖురోడీవారికి పాలకేంద్రం (3 న్నరకోట్లవిలువ) అంతా చూపారు. తర్వాత కృశ్చేవ్‌నుఅడిగి తెలుసుకోవలసినదంటే తెలుసుకోమని అధికారులు కోరారు. ఆయన కొని ప్రశ్నలువేస్తేఅధికారులుసమాధానమిచ్చి ప్రశ్నలు అయిపోయాయనుకొనిమరోచోటికి దారితీశారు. కాని కృశ్చేవ్ వారిని ఆపి ఇంకా అనేకప్రశ్నలువేశాడు. నేడుకృశ్చేవ్ వేసినప్రశ్నలు వాటి సమాధానాలు కొన్ని యీదిగువ నిస్తున్నాం:

కృశ్చేవ్: ఈ పశువుల యజమానులు, వారికుటుంబాలు యీకాలనీలోనే నివాసమా?

ఖురోడీ: అవును.

కృశ్చేవ్: ఒక్కొక్కరు ఎన్నెన్ని పశువులను చూస్తుంటారు.

ఖురోడీ: 10 నుండి 15 గేదెల వరకు.

కృశ్చేవ్: వారంతా ప్రభుత్వోద్యోగులా?

ఖురోడీ: అవును.

కృశ్చేవ్: పశుగ్రాసం ఎక్కడి నుండి లభిస్తుంది. ఇక్కడే గడ్డిపెంచుతారా, ప్రక్కన ప్రకృతి సిద్ధంగా లభిస్తే తెస్తారా?

ఖురోడీ: ఇక్కడే 500ఎకరాల్లో గడ్డి పెంచుతున్నాం.

కృశ్చేవ్: ఎటువంటిగడ్డి?

ఖురోడీ: లాటిన్ అమెరికానుండి లభించే పారా గడ్డి.

కృశ్చేవ్: ఎన్ని సార్లు పాలు పితుకుతారు.

ఖురోడీ: రోజుకు రెండుసార్లు

కృశ్చేవ్: ఎన్ని పాలులభిస్తాయి.

ఖురోడీ: రోజుకు ఒక్కొక్క పశువునుండి 13 నుండి 15పౌన్లపాలు లభిస్తాయి.

కాని పశువుల పాలిచ్చుశక్తి ఇండియాలో చాలాతక్కువగా ఉందని కృశ్చేవ్‌రిమార్కుచేశాడు. వెంటనే దుఃఖాసీనఅడిగి పోనంటే ఎంతో తెలుసుకొని 'ఓహో మీరు బ్రిటిష్ మానంలో లెక్కచేస్తున్నారుకదూ' అన్నాడు. తరువాత ఇండియాలో పాలసత్తువ యూరప్, రష్యాలోని పాలసత్తువకన్న ఎక్కువఅని కృశ్చేవ్ అభిప్రాయపడ్డాడు. ఇక్కడ పాలఉత్పత్తి తమదేశంలోని సాధారణ రైతుఫారంలోకన్న బాగుండని కృశ్చేవ్ ఒప్పుకున్నాడు.

పాలకేంద్రాన్ని దర్శిస్తున్న సందర్భంలో ఒకప్రశ్నకుజవాబిస్తూ కృశ్చేవ్ పశువుల పాలిచ్చే శక్తి నాటి జాతిఉత్పత్తిమీదనేకాక వాటి ఆహారంమీద ఎక్కువ ఆధారపడిఉంటుందన్నాడు. (యు. పి. ఐ)

నారాయణగూడ బాలికల ఉన్నత పాఠశాల

హయిద్రాబాద్, నవం 25

నవంబరు 21వ తేదీ రాత్రి పాఠశాలోపాధ్యాయిని అయిన శ్రీమతి యస్. సుమనాబాయిగారు అకాల మరణ మొందిన కారణమున మరుదినము పాఠశాల మూసివేయబడెను.

23వ తారీఖున బడిలో సంతాప సభ జరిగెను. ప్రిన్సిపాలు అధ్యక్షత వహించిరి. అనేకమంది ఉపాధ్యాయులును, విద్యార్థినులును శ్రీమతి సుమనాబాయిగారి సేవాతత్పరత, మొదలగు సుగుణములగూర్చి ప్రశంసించినపిదప, స్వర్గీయుల ఆత్మకు శాంతినికోరుచు, ఆమెయొక్క సన్నిహితులకు సానుభూతిని తెలుపు తీర్మానము గావించి, సంతాపమును వెలిబుచ్చి సభను ముగించిరి.

బళ్ళారి సత్యాగ్రహం

బళ్ళారి, నవంబరు 25

అఖండ కర్నాటక రాజ్య నిర్మాణపరిషత్తువారు బళ్ళారితాలూకాలకోసం ప్రారంభించిన సత్యాగ్రహ సందర్భంగా నిన్న 35 గురు అరెస్టయినారు.

ఇప్పటికి యీ ఉద్యమంవల్లన మరు 11 నుండి 208 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

రేడియో

హైదరాబాదు

నవంబరు 27 ఆదివారం

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ వివరణ 7-0 తె. వా, 7-15 సంగీతపాఠం 7-30 పి. విశ్వనాథం: గీతావళి 7-45 ఆకాశవాణి (ఎ. రి), 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 ఘులామ్‌సిద్దిక్ ఖాన్: ఖయాల్, దేశ్‌కర్ (విలంబిత్, ఎక్ తాల్) 8-45 మాణిక్ రావ్ మేఘరాజ్: భజన్ 8-55 ప్రగతినివేదిక (హిందీ) 9-00 ఆనోబచ్చో- పిల్లల కార్యక్రమము 9-45 బాలవినోదం సోది కోటసెంకటరామయ్య ప్రశ్నావళి: వి. చిదానందం పాట కథ: పాము, కాకి రచన: ప్రయాగ నరసింహశాస్త్రి ఉత్తరాల పెట్టె బాలగోష్ఠి 10-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రగానం (రి), 12-50 మ. వా, 1-00 ఘులామ్ సిద్దిక్ ఖాన్: ఖయాల్ శుద్ధసారంగ్ విలంబిత్ (ఎక్‌తాల్) దృత్ (తీన్ తాల్) 1-20 గీతమంజరి (రి), 1-50 తె. వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 ఘులామ్ సిద్దిక్ ఖాన్: ఖయాల్ జైత్ (తీన్‌తాల్) 5-45 మాణిక్‌రావ్ మేఘరాజ్: గీత్, భజన్ 6-00 మరాటీ కార్యక్రమం 6-30 భావగీత్ (రి), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి: పి. విశ్వనాథం 7-00 తె. వా, 7-15 గ్రామసీమశిబిచక్రవర్తిహరికథ లంక సుబ్రహ్మణ్యం 7-45 క. వా. 8-00 కార్మికులయెడ క్రొత్త విధానము: సాంఘిక సంక్షేమము సాంఘిక భద్రత ప్రసంగము కె. సుదర్శన్ 8-15 మాలతీ పద్మనాభరావు 8-20 ఢిల్లీనుండి ఆంగ్లప్రసంగంరిలే: 8-45 మాలతీ పద్మనాభరావు సాగనుగ- శ్రీరంజని (రూపకం) త్యాగరాజ 9-00 ఆంగ్లమునవార్తలు 9-15 ఉ. వా, 9-30 రసమయి వేమనశతకము, నేతి సమాజము ప్రసంగము రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ (విజయవాడనుండి రిలే) 9-45 మాలతీ పద్మనాభరావు 11-30 ప్రసార సమాప్తి.

క్రొత్త అగ్ని పర్వతం!

మనిలా, నవం 25

మనిలాకు ఉత్తరంగా 90 మైళ్ళ దూరానగల సెంట్రల్ లూజాన్ ప్రాంతంలో నిటార్లాక్ రాష్ట్రంవద్దగల మయాన్‌టాక్ నగరంలో ఒక క్రొత్త అగ్నిపర్వతం పొగలుగ్రక్కుతున్నటుమయాంటాక్ నగరమేయర్ జెనెరోసోసానా ప్రకటించాడు.

గత నాల్గయిదు రోజులుగా యీ ప్రాంతంలో ఏర్పడిన భూకంపం ఫలితంగా కొండప్రాంతం కదలబారి అగ్నిపర్వతచ్ఛాయలు గోచరిస్తున్నట్లాయన అన్నాడు. భూకంపం వల్ల ర్ గ్రామాల్లోభూమి పగిలిపోయింది. బావుల్లో నీరు త్రాగడానికి వీలులేనంతగా మడ్డిగా తయారైంది.

కోతి చేష్టలు

అహ్మదాబాద్, నవం 24

దస్క్రోయి జిల్లా జుందల్ గ్రామంలోని ప్రజలు ఒక కోతినుండి గత వారంరోజులుగా విపరీతమైన కష్టనష్టాలకు గురిఅయిన సంఘటన నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ కోతి యిండ్లలో ప్రవేశించి రొట్టెల్ని ఎత్తుకొనిపోవడమేగాక బట్టలనుండి పాలనుపిండుకున్న స్త్రీలనుండి పాలను కబళించుకొని పోతుండేది.

ఈకోతి రాణాజీ భాలూజీ అనే వానియింటిలో ప్రవేశించి ఒక జేబుగడియారాన్ని, అద్దాన్ని తీసుకొని పోయింది. ఆకోతి ఆ అద్దంలో తనను తాను చూసుకొని మురిసిపోయింది. ఆగడియారాన్ని చెవికి దగ్గరగా పెట్టుకొని చప్పుడువింటూ గడిపింది. గ్రామస్థులంతా ఆ రెండు పనులూ చేస్తున్న కోతిని చూడడానికి దాని చెంతచేరారు. కొందరు ఆ గడియారం అద్దాన్ని కోతినుండి తీసుకొనడానికి యిండ్లు ఎక్కారు కూడ. అయితే వారిపై రాళ్ళురువ్వి కోతి ప్రతిసారి తప్పించుకొనిపోయేది. రెండు మూడుగంటలపాటు దాన్ని వెంబడించిన తర్వాత కోతి గడియారం, అద్దాన్ని విడచి పారిపోయింది. (యు.పి.ఐ)

రెండేనా తక్కువ?

లక్నో, నవంబర్ 25

1954 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మొత్తంమీద 19:2 హత్యలు జరుపబడినట్లునిన్న యు.పి. శాసనసభలో పోలీసుశాఖ డిప్యూటీ మంత్రి జగన్‌ప్రసాదు తెలిపారు.

మరో ప్రశ్నకా న జవాబిస్తూ ఆదే సంవత్సరంలో 900 దోపిళ్ళు, 4633 కొంగతనాలు జరిగినట్లుతెల్లడించాడు. (యు.పి.ఐ.)

భారత ప్రభుత్వ ఆహార మరియు వ్యవసాయపు మంత్రాంగము

హైద్రాబాదు, మధ్యప్రదేశ్, మరియు ఆంధ్రరాష్ట్రముల లోని సెంట్రల్ రిజర్వు డిపోల నుండి బియ్యము/ధాన్యము అమ్ముటకు నీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నిర్దిష్టఫారములమీద 1955 నవంబరు 30 వ తేదీ ఉదయము 10-30 గంటలవరకు రీజనల్ డైరెక్టర్ (ఆహార) సెంట్రల్ రీజన్ "గ్రీన్ గేట్సు" సైఫాబాద్- హైద్రాబాద్ నకు అందజేయవలెను. టెండరు ఫారములు రు. 2/- (నాపసు యివ్వబడవు) చెల్లించిన, పై కార్యాలయము నుండియు మరియు డెప్యూటి డైరెక్టర్ సెంట్రల్ స్టోరేజి డిపో నాగపూర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ (ఆహార) విజయవాడల నుండి పొందవచ్చును. సగభాగములు టెండర్లు అంగీకరింపబడవు. ఏధాన్యముకోటకు టెండరు గుర్తింపబడినదో దానినే ఇవ్వనగును. పూర్తిటెండరు మొత్తమునకు ధరావతు పైకము డిపాజిట్ చేయవలెను.

స్టాకు వివరములు ఈ క్రింద చూపబడినవి: (అంకెలుమణుగులలో)

హయిదరాబాదు రాష్ట్రములో:- ధాన్యము హయిదరాబాదు: 6408. బియ్యము-హయిదరాబాదు: 5275. వరంగల్: 17501. ఖమ్మంమెట్: 7053. యాద్‌గిరి: 6594. చిటాపూర్: 33301. తాండూర్: 29295. మహబూబ్‌నగర్: 20241- బిదర్: 28155. భోన్‌గిర్: 17148. నిజామాబాద్: 3220. వ్యారా: 6429. మధ్యప్రదేశ్ రాష్ట్రములో:- బియ్యం- అమరావతి: 2557. బిలాస్‌పూర్: 639. చంపా: 12356. ధంతరి: 10. రాయ్‌గర్: 49464. సక్తి: 343. జబల్‌పూర్: 3365. జైరామనగర్: 4345. ఖంగాన్: 25370. రాజ్‌నందగాన్: 91. పెంద్రారోడ్: 8012. సాగర్: 75. దుర్గ్: 17. రాయ్‌పూర్: 2846. ఛత్‌పర: 36176. అరంగ్: 21486, ఆంధ్ర రాష్ట్రములో:. బియ్యము- బొబ్బిలి: 3406. అనకాపల్లి: 1378. గుంటకల్: 9234. గుంటూరు: 19131. మచిలీపట్నం: 2029. సోంపేట: 3862.

DA-504 (19)

నేటి రాత్రి
ఇండియా ఫిలిమ్స్ వారి
పాజాద

తా॥ శీలారమణి, అజిత్, జానివాల్కర్, బేగంపార, కృష్ణకుమారి, అచలసహదేవ్.
జమ్ ఉద్
హైద్రాబాదు.
మినర్వా
సికింద్రాబాదు.
కమల్
హైద్రాబాదు.
మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.
Trupix.

కర్నూలులో వైద్య కళాశాల

కర్నూలు, నవం 25

వచ్చే విద్యాసంవత్సరము నుండి కర్నూలులో వైద్యకళాశాలను ప్రారంభించడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించినది. ఈకళాశాలలో 50నుండి విద్యార్థులకుప్రవేశంకల్పించబడును.

14 వ వారము
వి. శాంతారామ్ వారి
ఝనక్-ఝనక్-పాయల్ బాజె.
టెక్నికలర్ చిత్రము.

ప్రభాత్
హైద్రాబాదు.
ప్యారడైజ్
సికింద్రాబాదు.
ఆటల సమయములు:
3-15, 6-30, 9-30.
అలంకార్ చిత్రాలీజ్.
Cima.

110 సంవత్సరాల వృద్ధుడు మృతి

అహ్మదాబాద్, నవంబర్ 25

భారత భీష్మునివంటి వృద్ధుడు నత్వరలాల్ బావాలా అను 110 సంవత్సరాల వృద్ధునిన్న ఉదయం మరణించాడు.

ఆయన 1857 విప్లవాన్ని స్వయంగా చూసిఉన్నాడు.

గోలకొండ పత్రిక
చందా వివరములు
(ఆదివారపు సంచికతో సహా)

	రు. అ. పై
సంవత్సర చందా	... 26-0-0
అర్ధసంవత్సర చందా	... 13-0-0
త్రైమాసికము	... 6-12-0
విడి పత్రిక ఆదివారం	... 0-1-6
ఇతర దినములు 1 అణా	

ప్రకటన రేట్లు

కాజువ ప్రకటనలు:-	
కా॥ అక్షరం ఒకటికిం	... రు. 4
101 వర్డ్సు ప్రకటనలు	
కా అం॥ వైబడిన	... 2-0-0

లోంట్రా నిస్థలము ఒకంవత్సరం లోకోగా యోగించుకొనవలెను.
కట్టు లీగల్, మ్యునిసిపల్, పాస్పోర్టులు మొదలైన ప్రకటనలకు కాలంఅంగళం ఒకటింకి రు. 6/- చొ॥ చార్జి చేయబడును. మొదటి పేజీకి 25% అదనము. మొదటి పేజీ కనీసము స్థలము 2 అం॥ X 2 కాలములు.
ఇయర్ పేనెల్స్
(సైజు 2X2 అం)
ప్రకట. ఒకటికి
క్యాజువల్ ... రు. 8/-
కాంట్రాక్టు
నం॥కు కనీసం 25 ప్రకటనలు రు.6/-
మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాద్-(దక్కన్)

గోల్డుబార్ బహుమతి పొందుటకు కొనుడు
2. డజనుల జరమ్స్ కట్టర్.
2. డజనుల క్వీన్స్ బామ్.
దయచేసి అడుగండి:-
పూరన్ చంద్ రిన్ చోడ్ దాస్ (ఇండియా)
హైద్రాబాదు అండ్ సికింద్రాబాదు.

హార్రాజు ప్రకటన

ఫారెస్టు యూటిలైజేషన్ ఆఫీసర్, హైద్రాబాదు.

ఇందుమూలమున ప్రజలకు తెలియచేయునది యేమనగ కూపు నం. (1) సూరారము బ్లాకు, రేంజు మరియు డివిజను పాలోంచ, ఖమ్మం జిల్లా (5000) చంద్ర వృక్షములు మరియు గందముకట్టె (15) మణుగులు (12) సేర్లు చిన్న చిన్న సైజుగల ముక్కలు గలవు. పై చూపబడిన వాటి హార్రాజు 6 వ డిసంబరు 1955 మధ్యాహ్నము గం॥ 2 లకు యఫ్.యూ.ఓ. (ఫతెమైదాను సమీపము) జరుపబడును. హార్రాజు గురించి తఫ్సీలుపై దస్తరము నుంచి తెలుసుకోవచ్చును.

సంతకము.
యఫ్. యూ. ఓ.

నేటిరాత్రి నేటిరాత్రి
డి. పి. ప్రొడక్షన్సు కానుక.
'తీన్ భాయ్'
తారలు:- నిరుపరాయ్, శ్యామ, భారత్ భూషణ్, పహారి సన్యాల్, వజీద్ హుసేన్, హీరాలాల్, గులాబ్, కామెశ్
అశోక్ మనోహర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
ఆటల సమయములు:- 3-30, 6-30, 9-30 గం॥
Trupix. రషీద్ మెహతా అండ్ కో., విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
అత్యద్భుతమైన నృత్యములు ఆహ్లాద కరమైన సంగీతముతో కూడి వెండిన చిత్రము.
ఆర్. ఆర్. పిక్చర్స్ వారి
"గులేబకావళి"
(తెలుగు వ్యాఖ్యానముతో)
తారాగణం:- జి. వరలక్ష్మి, టి. ఆర్. రాజకుమారి, ఎమ్. జి. రామచంద్రమ్, తంగెళ్ళ.
దర్శకత్వము:- రామన్న
ప్యారమౌంటు.
సికింద్రాబాదు. ఫోన్. నెం. 6230.
Cima. ఫ్రియా రిలీజ్.

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
(కర్నూలు కేట్లు)

హైదరాబాద్ 24-11-55

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డబియ్యం పాత	38-0-0	40-0-0
దొడ్డబియ్యం కొత్త	33-0-0	35-0-0
నెంబర్లు కొ॥	35-0-0	37-0-0
నెంబర్లు పా॥	8-0-0	41-0-0
సాంబర్లు	40-0-0	51-0-0
సూకలు	20-0-0	25-0-0
గొట్టెబియ్యం	27-0-0	30-0-0
వరంగల్ సాంబర్లు	53-0-0	57-0-0
కరీంనగర్ పెద్దవి	41-8-0	42-0-0
కరీంనగర్ సన్నవి	40-0-0	42-0-0
మినుములు	45-0-0	48-8-0
లంకలు	20-0-0	30-2-0
సెనగలు	28-0-0	30-8-0
బెల్లం	25-0-0	28-0-0
తెల్లజొన్నలు	22-0-0	25-0-0
మిరప కాయలు	80-0-0	100-0-0
పసుపు	180-0-0	195-0-0
పెసర్లు	30-0-0	33-0-0
ఉల్లిగడ్డలు కొత్త	17-0-0	3-0-0
ఉల్లిగడ్డ పాత	26-0-0	27-0-0
చింతపండు	22-0-0	30-0-0
కుసుమలు	23-0-0	3-4-0
తెల్లనువ్వులు	60-0-0	70-0-0
చిన్నయిలాతిపలుకొత్త	47-2-0	
ఇలాతిపలుకు చి॥(వరం 1 కి)	39-0-0	
బోనకశక్కరి(వరం 13)	83-8-0	
పెద్దకందిపప్పు	57-0-0	58-0-0
చిన్నకందిపప్పు	52-0-0	53-0-0
శనగపప్పు	34-0-0	37-0-0
పెసరపప్పు	52-0-0	58-0-0
మినుపపప్పు	62-0-0	66-0-0
అంకపిండి		39-0-0
ధనియాలు	75-0-0	100-0-0
నూనె	55-0-0	60-0-0

12 శేర్ల మణుగు

పల్కినూనె	10-10-0	10-12-0

40 శేర్ల మణుగు

నెయ్యి	100-0-0	110-0-0

మెండి, బంగారు ధరలు

నముద్రాల రాఘవులుగారి
కృష్ణదయ్య మకానం
టెలిఫోన్ నం. 830

హైదరాబాద్, నవంబర్ 24

బంగారం	91-0-0
అశోకటీప	96-4-0
నవరసు	62-0-0
వెండి	100 కు॥ 172-0-0
చిల్లర	కు॥ 13. 1-12-0

30-11-55
(బుధవారం)
గొప్ప విడుదల
ముగ్గురు మొనగాళ్ళు
(సిపాయిలు) లో ఉన్న
హాస్యము. ఉల్లాసము
తిరిగిచూపారు.

సాదిక్ ప్రొడక్షన్స్
మూతికట్ట కామెడి వారి
"ముసాఫిర్ ఖాన"

తా॥ ఓంప్రకాష్- గోప్-
జానీవాల్‌కర్-. శ్యామ-
కరన్‌దివాన్-బద్రిప్రసాద్,
షమ్మి.

లిబర్టి
ఒపిక్‌బాగ్,
హైదరాబాద్.
నడపరాదు
అదిలే-జహాంగీర్.
Fomous

గ్రామ వార్తలు

శ్రీ పి. రాఘవరావు (ఎం. పి.) గారి ప్రకటన

వరంగల్, నవంబర్ 25

'ప్రత్యేక తెలంగాణకు కమ్యూనిస్టు ఎం. పి. సుముఖత? అను శీర్షికతో గోలకొండపత్రిక యందు 21వ తేదీన పడిన వార్తను ఖండిస్తూ శ్రీ పెండ్యాల రాఘవరావు (ఎం.పి.) గారు తాము ప్రత్యేక తెలంగాణను బలపరుచుటలేదని విశాలాంధ్రనే కోరుతున్నామని ఒక ప్రకటన చేశారు.

ఆ నాడు కాజీపేటనుండి తనకు వేరే ప్రయాణసౌకర్యము లేనందున శ్రీయుతులు బురానాగాయణ, చెరుకు కాంతయ్యగార్ల ఆహ్వానంపై తాను ప్రత్యేక తెలంగాణవాదుల లారీలో హన్మకొండవరకు ప్రయాణంచేసినంత మాత్రాన తాను ప్రత్యేక తెలంగాణకు సుముఖుడనుగా మారినట్లు కాదని ఆయన వ్రాస్తున్నారు.

మేడిచల్ విద్యార్థుల సమ్మె

మేడిచల్, నవం 20

మేడిచల్ విద్యార్థులు 17వ తేదీన సమ్మెజరిపి గ్రామములో నల్లజండాలతో ఊరేగింపు జరుపుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము కావాలి. విశాలాంధ్ర అక్కరలేదు అని నినాదములు చేసిరి. దుకాణములు అన్నిమూసివేయబడినవి. ఊరేగింపులో అనేక గ్రామస్థులు, వ్యాపారస్తులుకూడ పాల్గొని దిగ్విజయముగా కొనసాగించిరి.

తెలంగాణ సమితి సర్వాలు

పాడ్‌నూరు, నవంబరు 24

తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ ఎం. రాంచేవరెడ్డిగారి అధ్యక్షతలో సర్వసంఘ(పక్ష)సమావేశము 18 వ తేదీన జరుపబడెను.

ఇందులో స్థానిక యువజన కాంగ్రెసు ప్రతినిధులు శ్రీ ఎం. ఎస్. రాములు, శ్రీ సి.ఎల్. రెడ్డిగారు, మాజీ రాజ సభాప్రతినిధులు, శ్రీ ఎం. వెంకయ్య ప్రభృతులు, కురువజనసభ సభ్యులు మరియు స్థానిక వర్తకసంఘ పెద్దలు శ్రీగజ్వాడ లింగయ్య ప్రభృతులు, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొనిరి.

ఈసభవారిచే ఈక్రింద నామతెలంగాణసమితిగా ఏకగ్రీవామోదముతో ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు: మహిమూదుఅన్నారి, ఉపాధ్యక్షులు: భుజంగరావుగారు, కార్యదర్శులు: మల్లప్పగారు (కౌన్సిలర్) ఎం. శివరాం (యువజన కాంగ్రెస్), సభ్యులు:- అచ్చిరెడ్డిగారు (కొత్తపేట), అందె వెంకయ్య(ముదిరాజ్ (ఫరఖ్‌నగరం). జి. లింగయ్య (వర్తకసంఘం పాడ్‌నగరం), మాజీ కిషన్‌లోయ (మార్కెట్ సభ్యులు) అబ్దుల్ ముతలిఖ్ (యువజన కాంగ్రెసు), సులాన్‌పురంకోటప్ప (ఫరఖ్ నగరం), జి. లింగయ్యగారు (కురువ జనసభ), కురువ మల్లయ్యగారు (మునిసిపల్ కౌన్సిలర్), సి.ఎల్. రెడ్డిగారు (యువజన క్లబ్ కార్యదర్శి), కమ్రుద్దీన్, ఎల్లయ్యగారు, బాట్లశివప్పగారు, ఎమ్మాజిపురం నారాయణరెడ్డిగారు, యోముల బసప్పగారు (నందిగామ), భాస్కరరావుగారు(మొగిలిగిద్ద), సౌదరయ్యగారు (కొందుర్గు), ప్రతాపరెడ్డిగారు (ఈదుగార్‌పల్లి) వెంకట్రామయ్యగారు (పక్కశాలి సభ), సభాపతి లక్ష్మయ్యగారు (అర్చకసభ), చిలుకూరి మల్లప్పగారు.

హరిజన గృహముల దగ్ధము

జగిత్యాల, నవం 25

నవంబరు 17వ తేదీ సాయంకాలం. ఆరున్నర జగిత్యాల పట్టణ, చింతకుంటవాడలో నాల్గు హరిజన యిండ్లు పూర్తిగ పరకు కాపు పీతి అయ్యి, కట్టుకున్న గుడ్డ తినతిండి లేక కష్టపడుచున్న పేద, కుటుంబాలకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులగు యస్. వి. సంగయ్యగారి ఆధ్వర్యాన రిండి గింజలు మరికొన్ని వస్త్రములు పోగు జేయబడి శ్రీ జి. శంకరయ్య గారి స్వహస్తములతో పంచబడెను.

పురపాలక అధ్యక్ష, ఉపాధ్యక్షులు. వంద రూపాయలు సంఘము నుండి ఇచ్చుటసహాయి యిచ్చి వారి స్వంతడబ్బుకూడ భోజనమునకు యిచ్చిరి.

తహశీలుదారుగారు హరిజనయిండ్లను వచ్చికొంత కర్రమరియు(కమ్ము) డబ్బు యిచ్చుటకు జిల్లా అధికారులకు నివేదించిరి.

ఖమ్మంజిల్లా గోసంవర్ధన వారము

ఖమ్మం, నవంబరు 22

గోసంవర్ధన వారసందర్భమున నవంబరు 22 వ తేదీ మంగళవారం రోజున ప్రభుత్వ పశువైద్యశాఖ తరపున పశుప్రదర్శనము జరుపబడెను. ప్రదర్శనమునకు వచ్చిన పశువులు ఊరేగింపుతో కొత్తమార్కెట్టులోని ప్రదర్శన స్థలమునకు తీసుకొనిపోబడెను. ప్రదర్శనములో ఉత్తమ పశువులను నిర్ణయించిన తరువాత ఒక బహిరంగసభ జరుపబడెను. శ్రీ కె. కృష్ణారావు, జిల్లాకాంగ్రెసు కమిటీ అధ్యక్షులు సభకధ్యక్షత వహించి, గెలుపొందిన పశువులకు బహుమతులొసంగిరి. డాక్టరు. కె. యన్. నాయుడు, పశువైద్యశాఖ జిల్లా అధికారి, పశుపోషణనుగూర్చియు, వాటి కొచ్చు అంటుజాడ్యములు నివారణోపాయములను గూర్చియు ఉపన్యసించిరి. అధ్యక్షునికి అభినందనములతో సభ ముగిసినది.

గాంధీ విగ్రహావిష్కరణ

హనుమకొండ, నవం 25

హనుమకొండ లోని ప్రాథమిక పాఠశాలల (తేయి స్తంభముల దేవాలయము) మహాత్మాగాంధీగారి విగ్రహ స్థాపనమును ది. 28-11-55 సోమవారము ఉదయము పురపాలక సంఘాధ్యక్షులు- శ్రీ జి. హయగ్రీవాచారిగారు జరుపుదురు. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. శేషారావుగారు, బి.ఎ.బి.ఇడి. విగ్రహ ఆవిష్కరణ చేయుదురు. పోషక సమితి అధ్యక్షులు శ్రీ టి.ఎస్. మన్‌మోహన్‌సింగ్‌గారు ఈ సందర్భాన జరిగే ఊరేగింపునకు నాయకత్వము వహించెదరు.

ప్రజావాంఛ తెలంగాణమే

టేకుమాల్, నవం 25

టేకుమాల్ గ్రామప్రజలు 21 వ తేదీన శ్రీపురుషోత్తమాచారిగారిఅధ్యక్షతలో సమావేశమై తెలంగాణమే మా ప్రజలకు క్షేమకరంగా వుండును అని ఎస్. ఆర్. సి. నివేదికనుఅమలు జరుపాలనీ కోరుతూతీర్మానించారు. ఈతీర్మానం ప్రధానమంత్రి నెహ్రూకు అబ్దుల్‌కలాం ఆజాద్, శ్రీ గోవిందవల్లభ్‌పంత్, శ్రీ ఫజల్ అలీ, హైదరాబాద్ పి. పి. సి. అధ్యక్షులకు అందజేయ బడింది.

నాగరకర్నూలు ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖ

నాగరకర్నూలు, నవం 19

నేటి ఉదయము 8 గంటలకు ఆంధ్రసారస్వత పరిషత్తు 'విశారద' పరీక్షలో కృతార్థులైన శ్రీ లింగమూర్తి, వేదవ్రత్ కృష్ణారెడ్డిగారలకు జిల్లా విద్యాశాఖాధికారులైన శ్రీ భానుమూర్తిగారిచే విజయపత్రి ప్రదానము గావింపబడెను. మహబూబునగర్ జిల్లావిద్యార్థి సమావేశ సందర్భముననీ కార్యక్రమము జరుపబడెను. నాగరకర్నూలు ఆంధ్ర సారస్వత పరిషత్తుశాఖ యీ కార్యక్రమాన్ని నిర్వహించినది.

గంజాయి దొంగల అరెస్టు

గోరఖ్‌పూర్, నవంబర్ 25

ఇక్కడికి నాల్గుమైళ్ళదూరానగల హరహరఘాట్ వద్ద 15 గురు వ్యక్తుల నుండి 45 వేల రూపాయల విలువగల నేపాలీ గంజాయిని ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాళింది ప్రసాద్ ఎక్సయిజ్ పోలీసుల సహాయంతో స్వాధీన పరుచుకున్నాడు. గంజాయి దాచిఉంచిన 15 గురు అరెస్టు కాబడ్డారు.

వారివద్ద మొత్తం 6 మణుగులగంజాయి దొరికింది.

ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో తప్పిన విద్యార్థులు

కర్నూలు, నవంబర్ 25

ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలోతప్పిన విద్యార్థులను ఒక యేడాదిపాటు పాఠశాలలో చదువడానికి అనుమతించి తర్వాత ప్రయివేటు విద్యార్థులుగా పరీక్షకు హాజరయ్యేట్లు సౌకర్యం కల్పించాలని సెకండరీ విద్యా కమిటీ కావించిన సిఫారసునుఆంధ్ర ప్రభుత్వం ఆమోదించింది.

(యు.పి.ఐ)

ఇటీవలి వరదలు, వర్షాలపల్లనష్టాలు

ఆయారాష్ట్రాల్లో వివరాలను గూర్చి లోకసభలో వ్యవసాయమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవం 25.

"ఇటీవలి వర్షాలవల్ల వరదలవల్ల అనేక రాష్ట్రాల్లో పంటలకు తీవ్రనష్టం వాటిల్లినప్పటికీ యీ సీజన్‌లో మొత్తంమీద ఉత్పత్తిస్థాయి మాత్రం ఇదివరకటి సీజన్ కన్నతెనుకబడినది లేదు" అని నేడులోకసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో వ్యవసాయ మంత్రి డా॥ దేశముఖ్ 12 మంది సభ్యులు సంయుక్తంగా అడిగినప్రశ్నకు జవాబిస్తూఅన్నారు.

నష్టం అంచనాలను తెలియబరచవలసిందిగా సభ్యులు కోరినప్పుడాయన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ వర్షాలూ వరదలవల్ల జరిగినపంటలు, ఆస్తులు, పశు, ప్రాణనష్టాల వివరాలు పూర్తిగా అందజేయలేదన్నారు. ఇప్పటికి అందిన వివరాలను ఆయన కొన్నింటిని లోకసభలో నేడు వెల్లడించారు.

పంటల నష్టాల వివరాలు

నేడు కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ ఆయారాష్ట్రాల్లో జరిగిన వరదలవలని నష్టాలను ఇలా తెలిపారు:

ఆస్సాంలో రు. 24658 94; పశ్చిమబెంగాల్‌లో రు. 15140000; బిహార్‌లో రు. 20300000; ఒరిస్సాలో 7 కోట్లు; ఉత్తరప్రదేశ్‌లో 21 కోట్లు; ఢిల్లీ రాష్ట్రంలో రు. 1530000; పెప్సులో రు. 9210000 ఆంధ్రలో రు. 430350; ఇంతవరకూ ఇచ్చిన అంకెలు పంటల నష్టపు విలువను తెలిపేవి.

ఆస్తి, ప్రాణనష్టాలు

ఇక ఆయారాష్ట్రాల్లో ఆస్తి ప్రాణనష్టపు వివరాలు ఇవి:

అస్సాం: రు. 251113; పంజాబ్: 50 నుండి 100 కోట్లు; పెప్సు: 14 కోట్లు; బిహార్‌లో 42 మంది చనిపోయారు. అలాగే ఒరిస్సాలో70మంది చనిపోయారు. యు. పి లో 179 మంది, ఢిల్లీలో 7గురు, పంజాబ్‌లో 314 మంది పెప్సులో 133 మంది ఆంధ్రలో 14 గురు వరదలకు విపరీత వర్షాలకు గురై మరణించారు. అస్సాంలో 3558, బిహార్‌లో 57, ఒరిస్సాలో 1230, యు. పి. లో 3211, ఢిల్లీలో 21, పెప్సులో 13593 ఆంధ్రలో 98 పశువులు కూడా యీ వరదల్లో కొట్టుకొని పోయాయి.

కాని రాష్ట్ర ప్రభుత్వాలువంపిన యీ లెక్కల్లో కొంత అతిశయోక్తి కలదని డా॥ దేశముఖ్ తన జవాబులో ప్రస్తావించారు. నష్టానివేదికలు ప్రభుత్వానికి అందలేదనిఆయన అన్నారు. పంజాబ్‌లో భూమి సానుబడికి పనికి రాకుండా పోయిందన్న ఆరోపణ నాయన అంగీకరించలేదు. పంజాబ్ అభివృద్ధి మంత్రి పంజాబ్‌లో వరదల పాలైన 5 లేదా 10 శాతం భూమి మాత్రం తక్షణ సానుబడికై అనువుగా ఎండబోదని తనకు తెలిపినట్లు డా॥ దేశముఖ్ అన్నారు.

మరో ప్రశ్నకు ఆహారశాఖ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ సమాధానమిస్తూ దేశంలో వరదలువర్షాల వల్ల ఒక్క ఫిరోజ్‌పూర్ జిల్లాలో తప్ప మరెక్కడా కేంద్ర ప్రభుత్వ గోదాముల్లోని ధాన్యాలు నాశనం కాలేదని తెలిపారు. ఫిరోజ్‌పూర్ జిల్లాలో మాత్రం 28 వేల బస్తాల ధాన్యం వరద నీటిలో తడిసి పనికి రాకుండా పోయిందని ఆయన అన్నారు. (యు. పి. ఐ)

భర్త జ్ఞాపకార్థం గ్రంథకర్తలకు బహుమతులు

బొంబాయి, నవం 25

స్వర్గీయుడైన తన భర్త లెఫ్టినెంట్ - జనరల్ మదన్ షంషీర్ జంగ్ బహద్దుర్ రాణా జ్ఞాపకార్థం ఆయన భార్య రాణి జగదంబ కుమారిదేవి (నేపాల్) 'మదన్ పురస్కార ట్రస్టు'ను స్థాపించడానికి పూర్వ విర్పాట్లు చేసింది. దానినుండి ప్రతిఏటా నేపాల్‌లోని ఉత్తమ గ్రంథాలు వ్రాసినవారికి రు. 10,000 బహుమతులు యివ్వబడును.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ

కార్మిక పరిస్థితిపై ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, నవం 25

ఒక ప్రభుత్వ పత్రికా ప్రకటన యిట్లు తెల్పుచున్నది:

నిజాం చక్కెర ఫ్యాక్టరీ మేనేజరు మరొక యూనియన్ ప్రతినిధి వర్గాన్ని కలుసుకున్నందుకు నిరసనగా నిజాం చక్కెర ఫ్యాక్టరీ మజ్దూరు సభవారు 1955 నవంబరు 9 వ తేదీ మధ్యాహ్నం నుంచి సమ్మె మొదలుపెట్టినారు. కార్మికులు సమ్మె మొదలు పెట్టి ముందు ఫ్యాక్టరీని ఆక్రమించి ఫ్యాక్టరీ కాంపౌండు మరియు కార్యాలయంలోకి పోయ్యేదారులను అడ్డగించి ఫ్యాక్టరీ ఉద్యోగులు ఫ్యాక్టరీ ఆవరణలో గానీ కార్యాలయంలోనికిగానీ పోకుండా నిరోధించారు. ఫ్యాక్టరీని వదలిపెట్టి వెళ్ళవలసిందిగా జనరల్ మేనేజరును వత్తిడి చేశారు.

ఫ్యాక్టరీ ఆవరణ నుంచి వెళ్ళిపోవలసిందని కార్మికులకు పదేపదే విజ్ఞప్తి చేయడమైనది. కాని ఆ ప్రయత్నమంతా విఫలంకాగా 144వ సెక్షన్ అమలుపరచబడింది. అప్పుడు కార్మికులు ఫ్యాక్టరీ వదలివెళ్లినారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ యజమానులకూ మజ్దూర్ సభకూ జరిగిన ఒడంబడిక ననుసరించి ఇతర యూనియనులను పరిగణించడం కానీ లేక ఆ యూనియనుల ప్రతినిధి వర్గాలను కలుసుకోవడం కాని జరుగదనియజమానులు అంగీకరించారని మజ్దూర్ సభ ఆరోపించుచున్నది. ఏ యూనియనున్నవరిగణించాలనేది నిర్ణయించవలసింది ఫ్యాక్టరీ యజమానులే. కాని మజ్దూర్ సభ చెప్పుతున్న ఒడంబడికను బాగా పరిశీలించిన మీదట అందులో సైషరతు ఏమీలేదనీ, యజమానులు తలచుకున్నట్లయితే ఏయూనియనునైనాపరిగణించి, దాని ప్రతినిధివర్గాన్ని కలుసుకొని సంప్రదించే స్వేచ్ఛ ఫ్యాక్టరీ యజమానులకు కలదనీ ప్రభుత్వానికిస్పష్టపరచబడింది. ఇంతేగాక చక్కెర ఫ్యాక్టరీ ప్రజోపయోగకరమైన సర్వీసుగా ప్రకటించబడింది గనుకను, యజమానులకూ కార్మికులకూ మధ్య ఉన్నట్టి పారిశ్రామిక వివాదం కన్సిలియేషన్ ఆఫీసర్ మరియు పారిశ్రామిక ట్రిబ్యూనల్ ముందు విచారణలో వున్నది గనుకను ప్రస్తుతం జరుగుతున్న సమ్మె అక్రమమైనదని స్పష్టపరచవలసి వున్నది.

మజ్దూర్ సభవారు సమ్మెకుపిలుపిచ్చిన రోజున 1 వ నెంబరు ఫ్యాక్టరీ మాత్రమే పనిచేస్తున్నది. 2 వనెంబరు ఫ్యాక్టరీలో మామూలుగా క్లీనింగు పని జరుగుతున్నది. సాధారణంగా క్లీనింగు పని దాదాపు 24 గం: లు జరుగుతుంది. సమ్మెమొదలుకాగానే 1 వ నెంబరు ఫ్యాక్టరీ మూసివేయబడింది. అయితే కొంతమంది కార్మికులు పనిచేయడానికి ఇష్టపడినందువల్ల మరునటి రోజు ఫ్యాక్టరీ తెరువబడింది. నవంబరు 15 తేదీ నుంచి రెండు ఫ్యాక్టరీలు సంతృప్తికరంగా పనిచేస్తున్నవి ఫ్యాక్టరీ కార్మికులలో నూటికి 75 మందికి పైగా క్రమం తప్పకుండా పనికివస్తున్నారు. ఫార్మ్ కార్మికులలో కూడా నూటికి 50 మందికిపైగా పనికివచ్చారు. ఫ్యాక్టరీ కార్మికులలోను, ఫీల్డ్ రేట్ ప్రకారం ఫార్మ్స్‌లో కోతపనులు ఇతరపనులు చేసే అల్పసంఖ్యాకులైన కార్మికులు మాత్రమే సమ్మెచేస్తున్నారు.

సమ్మె ప్రారంభమైన మొదట్లో విద్రోహ చర్యలు జరుపడానికిప్రయత్నించారు. కంపెనీ యొక్క లైట్ రైల్వే మార్గంపై కొన్ని చోట్ల ఫిష్ ప్లేట్లు తీసివేయబడినవి. ఫ్యాక్టరీలోకి చెరకు గడలను తీసుకురాకుండా నిరోధక యత్నాలు చేయబడినవి. పెద్ద కాలువకు ఒకచోట నష్టం కలిగించే ప్రయత్నం చేయబడింది. ఫ్యాక్టరీలోకి చెరకు గడ తేవడానికిఇష్టపడే రైతులనుభయపెట్టడం, చెదరించడం జరుగుతున్నది. ఇటువంటిచర్యలవల్ల శాంతికి భంగం కలుగకుండా చేయడానికై 144వ సెక్షన్ అమలు పరచబడింది. హింసాయుతచర్యలన్నిటినీ అరికట్టడానికై సమ్మెచేస్తున్న కార్మికులు, వారి నాయకులు చాలా పట్టుదలతో కృషిచేశారు. 144 సెక్షన్‌ను ధిక్కరించి శాంతికి భంగం కల్గించాలని ప్రయత్నించారు. అటువంటి వ్యక్తులను జిల్లా అధికారులు నిర్బంధంలో వుంచారు. ఈఈర్యలన్నిటినీ పరిగణించి ముఖ్యనాయకులపై కేసులు నడుపబడుతున్నవి. మిగిలిన వారిని గట్టిగా మందలించి విడుదల చేయడమవుతున్నది. ఇంతవరకుబలప్రయోగం చేయవలసిన అగత్యం రాలేదు. పోలీసులులాటీచార్జీ చేశారన్న వార్త అసత్యం. అరెస్టు అయినవారిలో 172 మందిని మేజస్ట్రేట్లు విచారణ చేసి శిక్షలు విధించారు.

ప్రభుత్వం హింసాయుతచర్యలను శాంతికి భంగంకలిగించి శాసనాన్ని ధిక్కరించే ప్రయత్నాలను సహించదు. ఈ సమ్మె మొదలయిన దగ్గర నుంచీ అక్రమంగానే వున్నది. ఇటువంటి సమ్మె కొనసాగడం కార్మికులకు శ్రేయస్కరం కాదు. ఇప్పటి పరిస్థితిని సాకల్యంగా ఆలోచించి సమ్మెను ఆపివేస్తారని ప్రభుత్వం ఆశిస్తున్నది.

రాష్ట్రశాసన సభ

(1 వ పేజీ తరువాయి)

జి. రాజారామ్‌గారలు పోలీసులచే అరెస్టుచేయబడినటుల నేడు శాసన సభకు తెలిపారు. రాజమల్లు నవంబర్ 20వతేదీన ఆత్మహత్యకు దిగుతున్నాడన్న ఆరోపణపై అరెస్టు చేయబడినాడు. రాజారాం 21వ తేదీన నిజాం సుగర్ ఫ్యాక్టరీకల బోధన్‌కు వెళ్ళగా అరెస్టు చేయబడినారు.

144 సెక్షన్‌పై చర్చకు నిరాకరణ

హుయిద్రాబాదు సికింద్రాబాద్ నగరాలలో 144 సెక్షన్ అమలులో పెట్టడంగూర్చి జె. వెంకటేశం (పి. ఎస్. -) నేడుఅసెంబ్లీలో ప్రతిపాదింపదలచినఅజర్జన్ మెంటు మోషన్‌ను స్పీకర్ కె. ఎస్. వైద్యనాథన్ నిరాకరించారు.

శ్రీ వెంకటేశం ఇదిచాలా ప్రాధాన్యమయిన విషయమని ఈప్రతిపాదనను చర్చించుటకు అనుమతి ఇవ్వాలని కోరారు. స్పీకర్ ఈప్రతిపాదన చాలా ఆలస్యంగా అందినదని అంగువల్ల సభానిబంధనల బట్టి ఇదిచర్చకు పెట్టబడదని అన్నారు.

ఒకఛాలెంజి

నేటిచర్చలో వి. రామారావు (కాంగ్రెస్) మాట్లాడుతూ తెలంగాణాలో అత్యధికప్రజ ఆంధ్రలో ఏకీకరణను వ్యతిరేకిస్తున్నదని కాంగ్రెస్ హైకమాండు ఇందు వ్యతిరేకముగా నిర్ణయించ బూనినచో అది నిరంకుశత్వమే కాగలదు. తాను ప్రజాభిప్రాయానికి నిదర్శనగా తమ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి ఈ సమస్యపై తిరిగ ఎన్నికకు నిలబడగలనని అన్నాడు. ఇంకా నేటిచర్చలో మరికొందరు పాల్గొన్నతర్వాత శాసనసభ సమావేశం రేపు పగలు 2-30 గంటలకు వాయిదా వేయబడినది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, నవం 25

ప్రారంభ ధర	34.37
ముగింపు ధర	34.35

దంత వైద్యులసమ్మె

ప్యారిస్, నవంబర్ 25

ప్యారిస్‌లో నిదంత వైద్యులు ఒకరోజుసమ్మెచేయడానికి నిశ్చయించారు.

సాంఘిక భద్రతా పద్ధతిలోకొన్ని పరిపాలనా విషయాలపు లోపాలను నిరసిస్తూ వచ్చే బుధవారంనాడు అనగా నవంబరు 30 న, ప్యారిస్‌దంత వైద్యులు సమ్మెచేస్తారు.

దంతవైద్యుల యూనియన్ వారయినా సమ్మెను 15 దినాలు పాటు కొనసాగించడానికి కూడా తలపోశారు.

అక్రమ సంతానానికి ఆస్తిహక్కు కూడదు

రాజ్యసభలో వారసత్వబిల్లు సవరణకు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 25

అక్రమ సంతానానికిఆస్తికి వారసత్వం లభించే హక్కు ఉండరాదని హిందూ వారసత్వబిల్లుకుతేబడిన ఒక సవరణను నేడు రాజ్యసభ ఆమోదించింది. అసంతానం అక్రమ సంతానమని నిరూపింపబడాలి.

న్యాయశాఖా మంత్రి శ్రీ కాట్జూ. పి. పట్టాభిస్కర్ అక్రమ సంతానానికి సంబంధించిన అంశాలను తాను బ్రిటిష్ సంతాన శాసనాన్ని అనుసరించి పరిశీలించడం ద్వారా తేలగిస్తానని ప్రకటించారు. (యు.పి.ఐ.)

ప్రత్యేకంగా యాత్రికుల బోగీలు

సర్వ సౌకర్యాలతో తయారు చేయించబడుతున్నాయట

న్యూఢిల్లీ, నవం 25

మూడవ తరగతి యాత్రికుల బోగీలు ప్రత్యేకంగా తయారుచేయించబడుతున్నాయనీ వాటిని 1955 మార్చి ఆఖరుకు పశ్చిమ రైల్వేలో వాడుతారనీ నేడు లోకసభలో శ్రీ రాధారమణ ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ రైల్వేల మంత్రి శ్రీ అలగేశన్ చెప్పారు. 1953-57 లోను 57-58 లోను అన్ని బ్రాంచ్ లైన్ రైల్వేల్లోను నడుపబడాల్సిన సుమారు 17 యాత్రికుల బోగీలకు మంజూరీ లభించిందని కూడా ఆయన అన్నారు.

ఈ యాత్రికుల బోగీల్లో ఆడవారికి పిల్లలకు ప్రత్యేక విభాగం ఉంటుంది. ఆ విభాగం 34 మంది కూర్చోడానికి వీలుగా పిల్లలు తిరిగేందుకు విశాలంగా ఉంటుంది. ఇందులోనే ఎండకొరకు ఫ్యాన్లు, నల్లా, బల్లలు మున్నగు సౌకర్యాలన్నీ కూర్చబడుతాయి.

పూనాకు రష్యన్ నాయకుల రాక

పూనా, నవం 25

సోవియట్ ప్రధాని బుల్గానిన్, రష్యన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికితాక్రుశ్చేవ్‌లుయీరు దయంబొంబాయినుండిసోవియట్ విమానంలోపూనా నగరానికివచ్చారు.

లహోగాన్ విమానాశ్రయంలో వేలాది ప్రజలు జయధ్వానాలుచేస్తూ వారికి ఘనస్వాగతమిచ్చారు.

విమానాశ్రయంనుండి సోవియట్ నాయకులు అధికారులతో కలిసి పడగాంవ్ బియ్యంఉత్పత్తి కేంద్రానికివెళ్ళారు. దారిపొడుగునా రైతులుగ్రామస్థులు సోవియట్ నాయకులనుఆహ్వానినూ నినాదాలు చేశారు.

ప్రజా ఉద్యమమే జయభేరి

(1వ పేజీ తరువాయి)

ఎ. ఐ. సి. సి. కి, నెహ్రూ, పంత్, ఆజాద్‌లకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి పి. సి. సి. అధ్యక్షునికి టెలిగ్రామ్‌లు పంపబడినవి.

కరీంనగరం, జగిత్యాలలో

విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేదు. పెద్దఊరేగింపు 4000 ప్రజలతో తీశారు. వీధులన్నీ తిరిగిన తర్వాత సమావేశమై ప్రత్యేక తెలంగాణాను కోరుతూ తీర్మానించారు. విద్యాస్థల కోర్కెపై కరీంనగరంలో సంపూర్ణహర్తాళం జరిగింది. దుకాణాలన్నీ మూయబడినవి.

నేడు హర్తాళంవల్ల నగరమంతా నిర్జీవంగా కాన్పించినది. వ్యాపారమంతా స్తంభించినది. విద్యార్థులు 2 మైల ప్రజతో ఊరేగింపు తీశారు. ప్రత్యేక తెలంగాణాను కోరుతూ తీర్మానించారు.

సిరిసిల్ల

ఇక్కడ సంపూర్ణహర్తాళం జరిగినది. విశాలాంధ్రవాదులకు కూడతి అని చెప్పబడే సిరిసిల్లలో నేడు వారి ప్రాబల్యం పూర్తిగా నశించినది. పెద్దఊరేగింపు బహిరంగసభ జరిగినది. తెలంగాణా రాష్ట్రం కొరకు తీర్మానింపబడినది.

పర్కాల, హుజూరాబాద్ - కోరుట్ల, మెదక్‌లో

సంగారెడ్డి, మెదక్, నడిగడ్డపేట, జోగిపేట, రామాయంపేట, సిద్దిపేటలలో విద్యార్థులు తెలంగాణాదేనని విజయవంతం చేశారు. ఈ స్థలాలలో ఊరేగింపులు బహిరంగ సభలు జరిగినవి. హర్తాళం జరుపబడినది. తెలంగాణా రాష్ట్రాన్ని కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

గడియారము
రు. 6/- లకు.

15 జూయల్స్ గలిగి 5 సం॥
గ్యారంటీతో రు. 6/-కు రిష్టు
వాచి
నేషనల్ ఇండియా ఏజన్సీస్
(జి.పి.) అజ్మీర్ గేట్ - ఢిల్లీ- 6.

6 వ మహత్తర వారం

సంగీతము, వినోదము, నృత్యములతో కూడిన ఆనందకరమైన చిత్రం.



సాగర్	ఆటల సమయములు:	రాజేశ్వర్
హైదరాబాదు.	2-30, 6-0, 9-30.	సికింద్రాబాదు.
మార్కండేయ	నాగేశ్వర్ రోజ్	పిక్చర్ ప్యాలెస్
వ